పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 35 | మంగళవారం 5-5-2026 | పేజీలు 12 | వేల 5/-

## కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**రూ. 1.52 లక్షల కోట్లతో అభివృద్ధి పథకాలకు గ్రీన్ సిగ్నల్**



**న్యూఢిల్లీ, మే 5: మీడియా టుడే**

దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్హ్వాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది.

# మార్పిడి అత్యవసరం

## వరి పెరుగుతోంది.. కూరగాయల సాగు తగ్గుతోంది..

**2014 తర్వాత వ్యవసాయం గాడి తప్పింది.. దారిలో పెట్టాలి**

**ప్రాసెసింగ్ యూనిట్లు, ప్యాక్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీలు కావాలి**

**కూరగాయల క్లస్టర్ పెట్టాలి.. దళారీలను నియంత్రించాలి**

**పప్పులు, చిరుధాన్యాలు, నూనె గింజలకూ 'మద్దతు' ఉండాలి**

**పంటల మార్పిడి నివేదికలో రైతు కమిషన్ సిఫార్సులు**

**పంటల మార్పిడిపై అసెంబ్లీలో చర్చ పెడదాం**

**నిర్మాణాత్మక సూచనలు ఇవ్వండి: కమిషన్ బృందంతో సీఎం**



**హైదరాబాద్, మే 5 మీడియా టుడే**

తెలంగాణలో పంటల మార్పిడి అత్యవసరమని రైతు కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఏటా వరి విస్తీర్ణం పెరుగుతూ.. కూరగాయలు, ఉద్యాన పంటల సాగు తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేసింది. సుస్థిర వ్యవసాయం, రైతు ఆదాయం పెంపు, సహజ వనరుల సంరక్షణ, భవిష్యత్ ఆహార భద్రత కోసం రాష్ట్రంలో పంటల మార్పిడికి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరింది. వాతావరణ జోన్ల ఆధారంగా పంటల ప్రణాళికను రూపొందించాలని.. పంటల మార్పిడి లక్ష్యాలను నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సంవత్సరాల వారీగా, గ్రామాల వారీగా నిర్ణయించాలని కమిషన్ సూచించింది. రాష్ట్రంలో దళారీ వ్యవస్థ సమస్య ప్రధానంగా ఉందని పేర్కొంది. కేరళ తరహాలో రాష్ట్రంలో కూరగాయల క్లస్టర్‌ను, నాసిక్‌లోని సహ్యాద్రి ఫార్మ్స్ తరహాలో ఎఫ్‌పీవోలను ప్రోత్సహించాలని సూచించింది. రాష్ట్రంలో పంటల మార్పిడి అంశంపై రైతు కమిషన్ రూపొందించిన నివేదికను మంగళవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డికి అందజేసింది. మొత్తం 40 పేజీల నివేదికలో ఉద్యాన, సాంప్రదాయ, ఇతర ముఖ్య పంటల వివరాలను, ఇతర రాష్ట్రాల్లో చేసిన అధ్యయనం వివరాలను, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలను వివరంగా పేర్కొంది. పప్పు ధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎ?సపీ) నిర్ణయించాలని.. ఇందుకోసం రైతులు సభ్యులుగా ఉండే ప్రత్యేక ధరల నిర్ణయ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించింది. పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరింది. రాష్ట్రంలో మార్కెట్లను సందర్శించినప్పుడు దళారీ వ్యవస్థ ప్రధాన సమస్యగా ఉన్నట్టుగా గుర్తించామని, దాన్ని నియంత్రించాలని సూచించింది.

**ప్రస్తుత పరిస్థితి.. గుర్తించిన సమస్యలివీ..**

రైతు కమిషన్ నివేదికలో పేర్కొన్న ప్రకారం.. తెలంగాణలో 2013-14లో 35.38 లక్షల ఎకరాల్లో వరి సాగయితే.. 2024-25 నాటికి సుమారు 127.03 లక్షల ఎకరాలకు పెరిగింది. అదే సమయంలో కూరగాయల సాగు 5.45 లక్షల ఎకరాల నుంచి 1.02 లక్షల ఎకరాలకు తగ్గింది. రాష్ట్రంలో పసుపు సాగు 1,52,445 ఎకరాల నుంచి 42,246 ఎకరాలకు, చెరుకు 95,348 ఎకరాల నుంచి 51,482 ఎకరాలకు పడిపోయాయి. కనీస మద్దతు ధర, ప్రభుత్వ సేకరణపై ఆధారపడి పత్తి, వరి పంటల సాగు పెరిగింది. ఇలా ఒకే రకమైన పంటల సాగుతో నేల సారం దెబ్బతిన్నది. ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గింది. ప్రత్యామ్నాయ పంటలకు మద్దతు ధర, మార్కెటింగ్, ఎగుమతుల సదుపాయాలు లేకపోవడం, విత్తనాల లభ్యత లేకపోవడంతో సాగు తగ్గింది. ఇక కోతులు, అడవి పందులు, జింకల వంటి వన్యప్రాణుల బెడద కూడా కూరగాయలు, ఉద్యాన పంటల సాగు తగ్గడానికి కొంత ప్రభావం చూపిందని రైతు కమిషన్ నివేదికలో పేర్కొంది.

**2014 తర్వాత గాడితప్పిన వ్యవసాయం**

తెలంగాణలో 2014 తర్వాత వ్యవసాయం గాడి తప్పిందని, దాన్ని సరిచేయాల్సిన అవసరం ఉందని రైతు కమిషన్ నివేదికలో పేర్కొంది. వరి, పత్తి కొనుగోలు విషయంలో భవిష్యత్‌లో కేంద్రం ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ క్రమంలో ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు, నూనె గింజలు, పసుపు, చెరుకు వంటివాటి విస్తీర్ణం పెంచితే ప్రయోజనం ఉంటుందని సూచించింది. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ఉండాలని సూచించింది. పంటల బీమా, రుణ సౌకర్యాలను వరి, పత్తితో పాటు ఇతర ముఖ్యమైన పంటలకు కూడా అమలు చేయాలని పేర్కొంది. రాష్ట్ర జనాభాకు అవసరమైన కూరగాయలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని.. ఈ పరిస్థితిని అధిగమించాలంటే కూరగాయల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి అవసరమని రైతు కమిషన్ పేర్కొంది. రైతులకు కూరగాయల విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, కూరగాయల పందిళ్ల ఏర్పాటుకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించింది. వివిధ జిల్లాల్లో సాగవుతున్న పంటలకు ప్రాసెసింగ్ సదుపాయాలు, ప్యాక్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీ యూనిట్లు ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఉద్యాన పంటల కొనుగోళ్ల కోసం ప్రత్యేక మార్కెటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించింది. కూరగాయల విత్తనోత్పత్తి కీలకమని, రాష్ట్రంలోనే విత్తనోత్పత్తిని ప్రోత్సహించాలని సిఫారసు చేసింది. కోతులు, వన్యప్రాణుల బెడదను అధిగమించడానికి నాబార్డు సహకారంతో సోలార్ ఫెన్సింగ్‌పై రాయితీ ఇవ్వాలని సూచించింది.

# జోన్ వచ్చిందోచ్..

**విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్.. గెజిట్ విడుదల**

**జోన్, డివిజన్ల పరిధి స్పష్టీకరించిన కేంద్రం**

**దక్షిణ మధ్య, తూర్పు కోస్తా రైల్వే జోన్లలోని కొన్ని భాగాలతో కొత్తగా దక్షిణ కోస్తా జోన్**

**దీని పరిధిలోకి గుంతకల్, గుంటూరు, బెజవాడ, వాల్తేరు డివిజన్‌లోని కొన్ని భాగాలు**

**రాయగడ, విశాఖ డివిజన్లుగా 'వాల్తేరు' విభజన**

**నాలుగు దశాబ్దాల కల సాకారం**

**భూమి అప్పగింతలో నాడు వైసీపీ నిర్లక్ష్యం**

**కూటమి రాకతో జోన్‌కు ఎట్టకేలకు జోష్**




**విశాఖపట్నం, మే 5 మీడియా టుడే**

విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు అనేది నాలుగు దశాబ్దాల కల. రైల్వే మంత్రిత్వ శాఖ సోమవారం రాత్రి విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌తో ఎట్టకేలకు అది సాకారమైంది. జూన్ ఒకటో తేదీ నుంచి విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆ గెజిట్‌లో కేంద్రం ప్రకటించింది. 'దక్షిణ కోస్తా జోన్' పేరుతో ఏర్పాటైన ఈ రైల్వే జోన్ కోసం ఉత్తరాంధ్ర ప్రజలు రాజకీయాలకు అతీతంగా సుదీర్ఘ పోరాటం చేశారు. రాష్ట్ర విభజన తరువాత ప్రత్యేక రైల్వే జోన్ లేకుండానే ఆంధ్రప్రదేశ్ ఇన్నాళ్లూ నడిచింది. ప్రధాని నరేంద్రమోదీ 2019 ఎన్నికల ప్రచారంలో విశాఖపట్నం వచ్చినపుడు రైల్వే జోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని హామీ అమలు కావడానికి ఏడేళ్ల సమయం పట్టింది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించిన తరువాత ప్రధాన కార్యాలయం నిర్మాణానికి అప్పట్లో కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్ల వరకు మంజూరు చేసింది. అయితే అవసరమైన భూముల కేటాయింపులో నాటి వైసీపీ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసింది. ఒక విధంగా రైల్వే జోన్ కార్యకలాపాలు ముందుకువెళ్లకుండా మోకాలడ్డు పెట్టిందనే చెప్పాలి. విశాఖపట్నంలో బీఆర్‌టీఎస్ రహదారులకు, ఇతర అవసరాలకు రైల్వేకు చెందిన భూములను రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకుంది. వాటికి ప్రత్యామ్నాయంగా ముడసర్లోవలో 52.2 ఎకరాలు కేటాయించింది. నగరానికి దూరంగా ప్రశాంతంగా ఉండే ఆ భూముల్లోనే రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మించాలని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. అయితే ఆ భూముల్లో అప్పటికే ఆక్రమణదారులు ఉన్నారు. రైల్వే అధికారులు ఆ భూముల్లోకి వెళ్లినప్పుడల్లా రైతులు అడ్డుకునేవారు. దాంతో పనులు ముందుకుసాగలేదు. ఆక్రమణదారులను అక్కడి నుంచి పంపించి భూములు అప్పగించడంలో నాటి వైసీపీ ప్రభుత్వం శ్రద్ధ చూపలేదు. ఈ క్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఒకసారి విశాఖపట్నం రాగా బీజేపీ నాయకులు రైల్వే జోన్ కార్యాలయం పనులు ప్రారంభించాలని కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ నాటి జిల్లా కలెక్టర్ మల్లికార్జునను పిలిచి, రైల్వేకు భూములు ఇస్తే వారం రోజుల్లోనే పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. అయినా వైసీపీలో వీసమెత్తు చలనం రాలేదు. భూమి అప్పగించలేదు.

**కూటమి రాగానే ట్రాక్‌పైకి..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైల్వే జోన్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ముడసర్లోవ భూ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించింది. దీంతో ఆ గ్రామం సర్వే నంబర్లు 57, 58, 59/1, 61/1, 62, 63, 64, 65 (పాత సర్వే నంబరు26)లలో 52.22 ఎకరాల భూమిని అదే ఏడాది ఆగస్టు నెలాఖరున రైల్వే అధికారులకు దగ్గరుండి ఇప్పించింది. ఆ భూమిని మ్యుటేషన్ ద్వారా రెవెన్యూ రికార్డుల్లో రైల్వే శాఖపై మార్పు చేసింది. దీనికోసం కలెక్టర్ 542/2024 నంబరుతో ఆగస్టు 30న ప్రొసీడింగ్స్ జారీచేశారు. జోన్ కార్యాలయ భవన నిర్మాణానికి 2025 జనవరి 8న ప్రధాని నరేంద్రమోదీతో శంకుస్థాపన చేయించారు. ఇన్ని జరిగినా కొత్త జోన్ ఆపరేషన్‌కు అవసరమైన 'గెజిట్' నోటిఫికేషన్ ఇవ్వడంలో తాత్సారం చేశారు. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గత నెల 28న గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన నిమిత్తం విశాఖపట్నం వచ్చినప్పుడు దీనిపై స్పందించారు. జూన్ ఒకటో తేదీ నుంచి జోన్ ఆపరేషన్ ప్రారంభిస్తామని సభలో ప్రకటించారు. వారం రోజులు తిరక్కుండానే నోటిఫికేషన్ ఇచ్చారు. దీంతో ఇప్పుడు విశాఖపట్నం కేంద్రంగా 'దక్షిణ కోస్తా రైల్వే జోన్' పనిచేయడానికి పూర్తి అనుమతి లభించినట్టయింది.

## రాజీనామా చేయనంటే డిస్మిస్సే



**గువాహటి: మీడియా టుడే**

పశ్చిమబెంగాల్‌లో తాను ఓడిపోలేదని, రాజీనామా చేసేది లేదని టీఎంసీ అధినేత్రి మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు. 'అప్పుడు ఒకటే మార్గం ఉంటుంది. డిస్మిస్ చేయడమే' అని ఒక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా ఆమెను ప్రజలు భరిస్తూ వచ్చారని వ్యాఖ్యానించారు. మూడుసార్లు అధికారంలో కొనసాగిన మమతా బెనర్జీ తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మంగళవారంనాడు మీడియా సమావేశంలో ఘాటుగా స్పందించారు. బెంగాల్‌లో తాను బీజేపీతో పోరాడలేదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘంతో పోరాడానని, తన జీవితంలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రధాని ఎన్నికల కమిషనర్‌ను 'విలన్'గా పేర్కొన్నారు. ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ గేమ్ ఆడిందని, 100 స్థానాలను బీజేపీ లూటీ చేసిందని అన్నారు. ఇది తమ ఓటమి కాదని, అందువల్ల రాజీనామా చేయనని, రాజ్‌భవన్‌కు వెళ్లనని చెప్పారు. మమతాబెనర్జీ రాజీనామాకు నిరాకరిస్తే రాష్ట్రపతి పాలన అమల్లోకి తెచ్చే అవకాశాలుండవచ్చని వినిపిస్తుండగా, ఆ అవసరం లేదని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికల గడువు ముగియడానికి ముందే గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానిస్తే చాలని పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్ ప్రస్తుత అసెంబ్లీ గడువు మే 7తో ముగియనుంది. అయితే రెండ్రోజుల తర్వాత మే 9న కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

## దేశవ్యాప్తంగా పెను సంక్షోభం పొంచి ఉంది..

**బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది: కేజ్రీవాల్**



**న్యూఢిల్లీ, మే 5: మీడియా టుడే**

పశ్చిమ బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన తర్వాత, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఒక ప్రధాన రాజకీయ సంక్షో భం పొంచి ఉందని, బీజేపీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమిని, అస్సాంలో బీజేపీ పట్టును ప్రస్తావిస్తూ.. అధికార బలం, దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని విపక్షాలను అణచివేస్తున్నారని కేజ్రీవాల్ విమర్శించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఓటమి పాలవ్వడం ప్రజాస్వామ్యానికి చేటని, ఇది కేవలం ఒక రాష్ట్ర ఎన్నికల ఫలితం మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుపై దీని ప్రభావం ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ విజయం సాధించిన విధానం సరైనది కాదని, త్వరలోనే దేశం తీవ్రమైన రాజకీయ, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కోబోతోందని హెచ్చరించారు.

## మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 5:**



మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. పూల మాలలతో, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ మంచి పదవులు చేపట్టి బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు మరింత సహాయ సహకారం అందించాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలన్నారు.

## బెంగాల్‌కు బీజేపీ కేంద్ర పరిశీలకుడిగా అమిత్‌షా, అస్సాంకు జేపీ నడ్డా

**న్యూఢిల్లీ: మీడియా టుడే**

పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్ర నాయకత్వం సన్నాహాలు ప్రారంభించింది. రెండు రాష్ట్రాలకు కేంద్ర పరిశీలకులను మంగళవారంనాడు నియమించింది. బీహార్‌కు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కేంద్ర పరిశీలకునిగా నియమితులయ్యారు. కో-అబ్జర్వర్‌గా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ వ్యవహరిస్తారు. బెంగాల్ బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ నేత ఎంపికను కేంద్ర పరిశీలకులు పర్యవేక్షిస్తారు. దీంతో ముఖ్యమంత్రి ఎన్నికకు, ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమవుతుంది.

# గీతం సైన్స్ కోర్సుల అడ్మిషన్ల కోసం మే 17న ప్రవేశ పరీక్ష

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 5 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్ యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం మే 17న గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్-2026, మూడో దశ)ను నిర్వహించనుంది. ఆసక్తి గల అభ్యర్థులు మే 14వ తేదీలోగా విశ్వవి ద్యాలయ అధికారక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను ఆన్ లైన్లో సమర్పించవచ్చని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రెజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. యూజీసీ గుర్తింపుతో పాటు నాక్ ఏం౦ గ్రేడ్ తో అక్రిడిటేషన్ పొందిన స్కూల్ ఆఫ్ సైన్స్ అంతర్ విభాగ విద్య, అధునాతన పరిశోధనలకు ఒక అగ్రగామి కేంద్రంగా ఆవిర్భవించిందన్నారు. ప్రపంచవ్యాప్త అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల మద్దతుతో, ఆవిష్కరణ, డీప్-టెక్ పరిశోధన, వ్యవస్థాపకతను ప్రోత్సహించే ఒక చైతన్యవంతమైన విద్య వాతావరణాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ అందిస్తోందని తెలిపారు. ఈ స్కూల్ యూజీ స్థాయిలో నాలుగు సంవత్సరాల నిడివి గల బీఎస్సీ కోర్సులను అందిస్తోందన్నారు. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ లో (ఆనర్స్) కోర్సులతో పాటు, మేనేజ్ మెంట్, సోషల్ సైన్సెస్, డేటా సైన్స్, క్వాంటం కంప్యూటింగ్ లో ఫ్లెక్సిబుల్ మైనర్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు రెండు ప్రధాన వృత్తిపరమైన కోర్సులను కూడా అందజేస్తున్నామన్నారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కాగ్నిటివ్ సిస్టమ్స్ (మూడేళ్ల కోర్సు) కంప్యూటింగ్, కాగ్నిటివ్ సైన్సెస్ ను మిళితం చేసే బహుళ విషయక కోర్సని, ఇది కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో పరిశ్రమ డిమాండ్ కు అనుగుణంగా రూపొందించినట్టు తెలిపారు. ఐదేళ్ల నిడివి గల బి-ఆప్టోమెట్రీ కోర్సును ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో అందిస్తున్నామని, బలమైన క్లినికల్ శిక్షణ, ఉపాధి అవకాశాలతో నైపుణ్యం కలిగిన నేత్ర సంరక్షణ నిపుణులను తయారు చేస్తున్నామన్నారు. ఇక, పీజీ స్థాయిలో, బయెటెక్నాలజీ, కెమిస్ట్రీ (అనలిటికల్, ఆర్గానిక్, ఫార్మాస్యూటికల్ స్పెషలైజేషన్లు), డేటా సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజిక్స్ (మెటీరియల్ సైన్స్)లో రెండేళ్ల ఎమ్మెస్సీ కోర్సులను అందిస్తున్నట్టు తెలిపారు. ఫెలోషిప్ మద్దతుతో కూడిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. కోర్సులు కూడా పలు విభాగాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. భవిష్యత్తు-కేంద్రీకృత పాఠ్యప్రణాళికను డాక్టర్ రెజా వివరిస్తూ, ప్రపంచ పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి డేటా సైన్స్, క్వాంటం సైన్స్ వంటి అధునాతన రంగాలను ఆయా కోర్సులలో పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ప్రారంభ దశలోనే పరిశోధన అనుభవాన్ని, రెండో ఏడాది నుంచే ఇంటర్న్ షిప్, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులతో ముఖాముఖితో ప్రయోజనం పొందుతారన్నారు. ఐఐటీ, సీఎస్ఐఆర్, బాబా అణు పరిశోధనా సంస్థ, డీఆర్డీవో వంటి ప్రముఖ సంస్థలతో పాటు డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్ వంటి పారిశ్రామిక దిగ్గజాలతో బలమైన సహకారాలను కొనసాగిస్తూ, పటిష్టమైన పరిశోధనా అవకాశాలను, ప్రాంగణ నియామకాలను అందిస్తున్నట్టు ఆయన వివరించారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల (స్కాలర్ షిప్పులు)ను అందిస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటయ్యే స్కోరుతో నేరుగా మే 17న వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం ఉఉఉ.స్త్రఋఎ.వఎబను సందర్శించాలని లేదా హెల్ప్ లైన్ 888 498 4000ను సంప్రదించాలని డాక్టర్ రెజా సూచించారు.

# పారదర్శకతతో సంక్షేమ పథకాల అమలు

## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 5 :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందిస్తూ పూర్తి పారదర్శక పాలన అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. రామచంద్రాపురం, పటాన్ చెరు , అమీన్ పూర్ రెవెన్యూ మండలాల పరిధిలోని 226 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమన్నత లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అని విప్లవాత్మక పథకాన్ని పెట్టారని గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆర్థిక అభ్యున్నతికి పాటుప దుతున్నట్లు తెలిపారు.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికా బద్ధంగా నిధులు కేటా యిస్తున్నామనితెలిపారు.



అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతిని ధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోషన్లతో సేవల్లో మరింత నిబద్ధత అవసరం

## పదోన్నతులు కృషికి గుర్తింపు



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 5**

పదోన్న తులతో బాధ్యతలు రెట్టింపు: మెదక్ ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీసు శాఖలో క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించే సిబ్బందికి తగిన గుర్తింపు ఎప్పటికప్పుడు లభిస్తుందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పేర్కొన్నారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పదోన్నతులు లభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.కానిస్టేబుల్ స్థాయి నుండి హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన వారిలో హవేలీఘనపూర్ పోలీస్ స్టేషన్కు చెందిన నరహరి, నార్సింగి పోలీస్ స్టేషన్కు చెందిన మోహన్, మనోహరాబాద్ పోలీస్ స్టేషన్కు చెందిన గోవర్ధన్, మెదక్ టౌన్ ట్రాఫిక్ విభాగానికి చెందిన తహెర్ అలీ ఉన్నారు. విధి నిర్వహణలో వారి అంకితభావం, కృషికి గుర్తింపుగానే ఈ పదోన్నతులు లభించాయని తెలిపారు. పదోన్నతి పొందిన సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా వారికి కొత్త హోదా చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పదోన్నతులు కేవలం హోదాను మాత్రమే కాదు, బాధ్యతలను కూడా పెంచుతాయని, సిబ్బంది మరింత నిబద్ధతతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణే మన ప్రధాన లక్ష్యం" అని సూచించారు. విధి నిర్వహణలో నిజాయితీ, బాధ్యతతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగడం సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సిబ్బంది కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.

# నిజాంపేట్‌లో భక్తి ఉత్సాహంతో వైభవంగా ఎల్లమ్మ బోనాలు

## బోనమెత్తిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 5**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకుని ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈఈ కార్యక్రమంలో నిజాంపేట్ బీఆర్ఎస్ మండల, పార్టీ అధ్యక్షులు సుధాకర్రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి మండల కో-



ఆప్షన్ మాజీ సభ్యుడు అబ్దుల్ ఆజీజ్, నాయకులు స్వామిగౌడ్, దయాకర్, రాములు, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,నాయిని లక్ష్మణ్, సదా శివలింగం ,బండారి తిరుమల్, నాయిని వెంకటేశం, పంపరి శివ, బన్నీగౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు

# మానసిక వికలాంగుల పిల్లల సంరక్షణ,లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి

**మెదక్ జిల్లా (మీడియా టుడే) 05 మే,2026**

మంగళవారం నర్సాపూర్ పర్యటనలో భాగంగా బేతాని మానసిక వికలాంగుల సంరక్షణ కేంద్రాన్ని చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి సభ్యులు కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన, అపర్ణ, బి. వచన్ కుమార్ కమిషన్ సభ్యులు పరిశీలించారు.సభ్యులు సందర్శించారు.బేతాని మానసిక వికలాంగుల సంరక్షణ కేంద్రం కేవలం మానసిక వికలాంగులకు వసతి, భోజనం సౌకర్యం కల్పిస్తే సరిపోదని వారికి మానసిక శారీరకంగా బుద్ధి మాంద్యం పరిజ్ఞానం పెంపొందించేందుకు కావలసిన చికిత్సలు అందించాలని బేతాని సౌరక్షణ కేంద్రం పనితీరును తరచూ సంక్షేమ శాఖ అధికారులు పరిశీలించాలని భవిష్యత్తులో సంరక్షణ కేంద్రం పనితీరు



మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం మానసిక శారీరక, బుద్ధిమాంద్య వికలాంగుల పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేశారుఅనంతరం టిక్యా తాండ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడి పిల్లల విద్యాసామర్థ్యాలను పరిశీలిస్తూ .జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శంగా తీర్చిదిద్దాలని ,ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఉసిరిక పల్లి ఏరియాలో ఇటిక బట్టిని పరిశీలించి బాల కార్మికులు ఎవరైనా బట్టీలలో పనిచేస్తున్నారా నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సిడిపిఓ స్వరూప సంబంధిత సంక్షేమ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

## మెదక్ శాసనసభ్యులు రోహిత్ రావు



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 5**

చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామాయంపేట మండల కేంద్రంలో ని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామాయంపేట మండలంలో మొత్తం 96 చెక్కలకు గాను 96,11,136 కోట్ల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరమని పేద కుటుంబాలపై పెళ్లి భారాన్ని తగ్గించడం కోసమే కల్యాణ లక్ష్మి పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

# సెప్టిక్ షాక్‌తో కిడ్నీ సమస్య

## యశోద వైద్యుల అత్యాధునిక చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడిన రోగి




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

సెప్టిక్ షాక్‌తో మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్, అక్యూట్ కిడ్నీ ఇంజరీతో బాధపడుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన 51 ఏళ్ల మహిళకు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌లో విజయవంతంగా చికిత్స అందించారు. కమ్యూనిటీ-అక్వైర్డ్ న్యూమోనియా (సిఏ పి ) కారణంగా పరిస్థితి విషమించి, శ్వాస ఇబ్బంది, కాళ్ల వాపు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో రోగి అత్యవసరంగా ఆసుపత్రిలో చేరారు.డా. చేతన్ వీరమనేని నేతృత్వంలోని నెఫ్రాలజీ, పుల్మనాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో రోగికి సమగ్ర చికిత్స అందించారు. అధునాతన డయాలిసిస్ విధానాలు అయిన సి ఆర్ ఆర్ టీ (ఆక్సిరీస్ ఫిల్టర్‌తో) మరియు అనంతరం స్లీడ్ సెషన్లు నిర్వహించి, శరీరంలో చేరిన విషతుల్యాలను తొలగించారు. న్యూమోనియా మరియు ప్లూరల్ ఎఫ్యూషన్‌కు ప్రత్యేక యాంటీబయోటిక్స్, శ్వాస సహాయక చికిత్స అందించగా, హృదయ పనితీరును స్థిరపరచడానికి అవసరమైన చికిత్సలు కూడా చేశారు. సమయానికి చేపట్టిన చికిత్స, మల్టీ-డిసిప్లినరీ వైద్య బృందం సమన్వయం, ఆధునిక సాంకేతిక సదుపాయాల వల్ల రోగి ఆరోగ్యం మెరుగై ఎటువంటి క్లిష్టతలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి క్లిష్టమైన సెప్సిస్ కేసుల్లో త్వరితగతిన చికిత్స అందించడం ప్రాణాలను కాపాడడంలో కీలకమని వైద్యులు తెలిపారు. యశోద ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, హై-ఎండ్ డయాలిసిస్ యంత్రాలు, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల బృందం అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులకు విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సంక్లిష్ట కిడ్నీ వ్యాధులకు సురక్షితమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.

# నేలకొండపల్లిలోఘనంగా రాయల పుట్టినరోజు వేడుకలు





**నేలకొండపల్లి మే5మీడియాటుడే**

తెలంగాణరాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు పుట్టినరోజు వేడుకల్ని ఖమ్మం జిల్లాకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నాయకులు కేకు,మిఠాయిలు పంచారు .ఈకార్యక్రమంలో మార్కెట్ కిమిటీ చైర్మన్ సీతారాములు మాట్లాడుతూ. రాయల నాయకత్వంలో కాంగ్రెస్ మరింత వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నూతన గోదాములు నిర్మిస్తూ సంస్థను పటిష్ట పరుస్తున్నారని నాయకులు కొనియాడారు. ప్రజానేత రాయల నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.వేడుకల్లో భాగంగా స్థానిక మహిళలు నృత్యం చేస్తూ సంబురాల్లో పాల్గొన్నారు. రాయనాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు .ఈకార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిజెర్రిపో తులఅంజని. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్అధ్యక్షుబొడ్డుబొంద్దయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిరేగురీ వాసవి, నియోజకవర్గ నాయకుడు జెర్రిపోతుల సత్యనారాయణ, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, మామిడి వెంకన్న, దోసపాటి శేఖర్. సదాశివపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పాల పాటి సురేష్, బాబు రెడ్డి, అదం, మస్తాన్, గుడ్డిబోయిన వెంకటేశ్వర్లు, గొలుసు పవన్, సోమనబోయిన సాయి నవీన్ గట్టిగొండ్లవిజయ్,ఎన్. సైదులు,నోషిన్ లక్ష్మయ్య,వడ్డే జగన్,గండు జానయ్యరాయపూడిరోహిత్, మన్నే నరేష్,కోడిరేకుల వినోద్, ఊటుకూరి రమేష్,చీర్ల అంజి బాబు,నాగేశ్వరరావు ,రమేష్,కొమనబోయిన సీత,పసుపులేటి ఉపేందర్, మెల్లచెరువు నాగేశ్వరరావు, అనంతు సత్యనారాయణ, మారుతి వెంకట రామయ్య,బచలకూరి నాగేశ్వరరావు,కొత్తపల్లివెంకటేశ్వర రావు, షేక్ మహమ్మద్ పాషా, మారుతి భారత్ కుమార్, షేక్ శిలర్, కొత్తపల్లి సాయి,బచ్చలకూరి వంశీ, వివిధ గ్రామసర్పంచులు,వార్డుమెంబర్లు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 5 :**



పటాన్ చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మిత్ర ఆసుపత్రిని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ నందారం నరసింహా గౌడ్ ప్రారంభించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ పరిధిలో నూతన ప్రైవేటు ఆసుపత్రి ఏర్పాటు కావడం అభినందనీయం అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారి నమ్మకాన్ని పొందాలని సూచించారు. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ నందారం నరసింహ గౌడ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : నెలవారి తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో జయరాం తండావాసి మృతి అధికారుల నిర్లక్ష్యమే

**జనగామ జిల్లా మీడియా టుడే మే 05:**

కొడకండ్ల మండలంలోని చెరువు ముందు తండాలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం చెందాడు. మృతుడు పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని జయరాం తండాకు చెందిన బానోతు యాకన్న గా గుర్తించారు. ఓ ఇంటి ముందున్న విద్యుత్ స్తంభాన్ని మార్చే క్రమంలో, పైన ఉన్న 33 కేవీ వైర్లు తగిలి యాకన్న స్తంభం పైనుంచి కిందపడి అక్కడికక్కడే మరణించాడు. సబ్‌స్టేషన్ నుండి ఎల్.సి తీసుకోకుండా, కేవలం స్థానిక ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసి పని చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఆసుపత్రికి తరలించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు పాలకుర్తిలో ఆందోళన చేపట్టారు. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# దోమల నివారణ తోనే ప్రజా ఆరోగ్యం బాగుపడుతుంది

## సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే05:**



గ్రామంలో దోమల నివారణ చేయడం ద్వారానే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో దోమల నివారణ కోసం మందులను ఫాగ్ మిషన్ తో స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని దాని కోసం గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యుల సహకారం తో పనులు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మొహమ్మద్ షన్న, వార్డ్ సభ్యులు ఐలా స్వప్న వెంకన్న, జీపీ సిబ్బంది శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై ఐక్య ఉద్యమాలు చేయాలి

**సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు**

**నేలకొండపల్లిలో ఘనంగా మేడే వేడుకలు**



**నేలకొండపల్లి మే5 మీడియా టుడే**

కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి. రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్మిక జెండాను ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వడ్లమూడి మైసయ్య ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మికుల పని గంటల తగ్గింపుకై ఆనాడు చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం వచ్చిందన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 8 గంటల పని దినం స్థానంలో నేడు కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ 12 గంటల పని దినాలను పెంచారని విమర్శించారు. అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికుల ఉపాధికి బతుకు భద్రతకు ముప్పు తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక హక్కులు, చట్టాలను కాపాడాలంటే, బతుకు భద్రంగా ఉండాలంటే పోరాటాలే శరణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్ సీనియర్ నాయకులు మైసయ్య, బల్లి వెంకన్న, బల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న ఆటో డ్రైవర్

**ఆటోతో ఢీకొట్టి 'నిలువరించిన' తీరు.. సీసీటీవీలో వెలుగుచూసిన సాహసం**

**సన్మానించిన నగర సీపీ సజ్జనర్.. నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేత**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 05:**

నేరం జరుగుతుంటే చూస్తూ ఉండిపోవడం కాదు.. ఆ నేరగాడిని పట్టుకోవడమే అసలైన పౌర ధర్మమని నిరూపించారు ఒక సామాన్య ఆటో డ్రైవర్.ఒక మహిళా బాధితురాలి మెడలోని బంగారు గొలుసును రౌడీ షీటర్ లాక్కెళ్లేందుకు ప్రయత్నిస్తే.. ప్రాణాలకు తెగించి, తన ఆటోనే ఆయుధంగా మలచుకొని సాహసోపేతంగా మహమ్మద్ జాహెర్ రౌడీ షీటర్ ను అడ్డుకున్నారు. కత్రతో దాడి చేస్తోన్న బెదరకుండా ప్రతిఘటించారు.ఈ అసామాన్య ధైర్యాన్ని ప్రదర్శించిన ఆటో డ్రైవర్ జాహెర్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు సోమవారం బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలోని తన ఛాంబర్ లో ప్రత్యేకంగా సన్మానించారు.మార్చి 4వ తేదీ తెల్లవారుజామున బేగం బజార్ జిన్సీ చౌరాహా ప్రాంతంలో శ్రీమతి మంజు ఓమ్లతా తన కోడలితో కలిసి మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. హిందీ మర్వాడీ విద్యాలయ స్కూల్ వద్దకు చేరుకోగానే, డబీర్‌పురకు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ సోహేల్ ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ క్రమంలో నిందితుడి స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ ఈ దృశ్యాన్ని సైడ్ వ్యూ మిర్రర్ ద్వారా గమనించారు.సంఘటన స్థలాన్ని దాటి సుమారు 100 మీటర్ల దూరం ముందుకు వెళ్లినప్పటికీ, జాహెర్ వెంటనే స్పందించి తన ఆటోను వేగంగా వెనక్కి తిప్పారు. పారిపోవడానికి ప్రయత్నిస్తున్న రౌడీ షీటర్ బైక్‌ను తన ఆటోతో ఢీకొట్టి అతడిని కిందపడేశారు. ఆ సమయంలో నిందితుడు కత్రతో దాడి చేసినా భయపడకుండా ప్రతిఘటించి అడ్డుకున్నారు. ఆ సమయంలో పారిపోతుండగా వెంటనే గస్తీ తిరుగుతున్న పోలీసులు రౌడీ షీటర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ పని ముగించుకున్న జాహెర్, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆటో డ్రైవర్ సాహసం గురించి గోషామహల్ పోలీసులకు బాధితురాలు తెలియజేశారు.కాగా, ఈ వీరోచిత దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రౌడీ షీటర్ ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించి, నిస్వార్థంగా వెళ్లిపోయిన ఆ అజ్ఞాత వీరుడి కోసం గోషామహల్ పోలీసులు గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలో ఆటో నంబర్‌ను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో జాహెర్‌ను గుర్తించారు.ఈ సందర్భంగా సీపీ శ్రీ వీసీ సజ్జనర్ గారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ చూపిన సాహసం సమాజానికి ఆదర్శమన్నారు. "చూస్తుండగానే నేరాలు జరుగుతున్నా పట్టించుకోని ఈ రోజుల్లో, ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న జాహెర్ సమాజానికి నిజమైన రోల్ మోడల్. ఆయనలో ఒక అద్భుతమైన ప్రజా పోలీస్ ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించలేదు. ఇలాంటి బాధ్యతాయుతమైన పౌరులు ఉన్నప్పుడే నేరస్తులకు భయం పుడుతుంది" అని ప్రశంసించారు. జాహెర్‌కు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. నేరం జరుగుతున్నప్పుడు భయపడకుండా, మహమ్మద్ జాహెర్ వలె ధైర్యంతో స్పందించి వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని నగరవాసులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాగా, డబీర్ పూరకు చెందిన రౌడీ షీటర్ పై గోషా మహల్ పీఎస్ లో కేసు నమోదు చేసి.. అరెస్ట్ చేశారు. అతడిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 16 కేసులున్నాయి.ఈ సన్మాన కార్యక్రమంలో గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్ర మోహన్, గోషామహల్ ఎస్‌హెచ్‌వో శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం

**రైతు సంక్షేమమే ధ్యేయంగా పటిష్ట చర్యలు**

**నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి రైతులు**

**తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు పండించాలి**

**ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు**

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ జిల్లా( మీడియా టుడే) 5 మే,2026**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయ గార్డెన్ లో ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, అధ్యక్షతన నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , వివిధ ప్రజాప్రతినిధులు అధికారులు రైతులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని అన్ని రకాల సబ్సిడీలు ఆర్థిక, ఆధునిక సాంకేతిక రంగంలో నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచే దిశగా రైతులకు మేలు చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అన్నారు. రైతులు ప్రయత్నం చేయక పోతే భవిష్యత్తు లో భూమి మొత్తంనిస్థారతమవుతుందని,తక్కువ పెట్టుబడి తో ఎక్కువ పంటలు పండించేలా రైతులు ముందుకెళ్లాలని, ఆర్గానిక్ పంటల సాగు పై రైతులు దృష్టి పెట్టాలన్నారు.భూములను రక్షించి ప్రకృతి వ్యవసాయం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, పై అవగాహనా కలిపించు కోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమాలను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని, ఒకే పంట కాకుండా పంటల మార్పిడి చేయాలన్నారు. ఒకే పంటతో జరిగిన నష్టాన్ని అధికారులు రైతులకు వివరించాలన్నారు. పండ్లు కూరగాయలు పూలు లతో ఆయిల్ పామ్ పంటలను కూడా పండించడం ద్వారా అధిక లాభాలను అర్జించవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటలో ఇతర పంటలను కూడా పండించవచ్చని, కోతుల బెడద నుండి పంటలను కాపాడడానికి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ రైతుల బాగు కోరి ఆయిల్ ఫామ్ పంటను రాష్ట్ర ప్రభుత్వం పరిచయం చేసిందన్నారు ఈ పరిచయం దినదినాభివృద్ధి చెందుతూ. మన జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు అన్నారు.రైతులు ప్రస్తుతం ఉన్న పంటలే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపుతూ అభివృద్ధి దిశగా ముందుకు పోవాలన్నారు అంతర్ పంటలు వేస్తూ ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభాలు బేశరతుగా ఉంటాయని ఈ సందర్భంగా వెల్లడించారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ప్రత్యామ్నాయ ఇతర పంటలపై రైతులు మొగ్గ చూపుతూ సాగు చేస్తూ అధిక లాభాలు ఆర్జించాలని తెలిపారు.అంతకుముందు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిని ప్రారంభిస్తున్న నాయకులు

**నర్సాపూర్ బాలల సంరక్షణ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడే దిశగా చర్యలు చేపట్టాలి**

**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు.**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) 5 మే,2026**

మంగళవారం నరసాపూర్ పట్టణంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన, అపర్ణ, బి. వచన్ కుమార్ కమిషన్ సభ్యులు విస్తృతంగా పర్యటించారు. నర్సాపూర్ పర్యటనకు విచ్చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతారెడ్డికి మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ స్వాగతం పలికారు.ముందుగా నరసాపూర్ పట్టణంలోవికాసం వికలాంగుల పునరావాస కేంద్రం సందర్శించి బాల బాలికల సంరక్షణ కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. శారీరక వైకల్యం కలిగిన వికలాంగ చిన్నారిని చూసి చే లించిన హృదయంతో ఆ చిన్నారికి ఆపరేషన్ ద్వారా వైకల్యాన్ని సరిచేసి పౌష్టికాహారం అందించి విద్యాబుద్ధుల నేర్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు.భవిత కేంద్రాలు ఆదర్శవంతంగా పనిచేస్తున్నాయని చిన్నారులకు ఆటపాటలతో కూడిన నైపుణ్యాలు నేర్పుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. శివం పేట బేతని సంరక్షణ ఆశ్రమం పరిశీలించారు.ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని కమిషన్ సభ్యులు జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ బాలల హక్కుల ఉల్లంఘనలు, పౌష్టికాహార లోపం, మరియురాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ, మెరుగైన విద్య, ఆరోగ్యం, మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం పిల్లలపై దాడులను అరికట్టడానికి కమిషన్ కట్టుబడి ఉందని, ప్రతి 6 నెలలకు లేదా ఏడాదికి ఒకసారి సంరక్షణ కేంద్రాల పనితీరును సమీక్షిస్తామని కమిషన్ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మహిళా శ్రీ శిశు సంక్షేమ అధికారి హేమ భార్గవి, రామాయంపేట సిడిపిఓ స్వరూప, డిసిపిఓ నాగరాజు,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు భైంసాకు రానున్న జిల్లా ఎస్పీ

**భైంసా మే 05 మీడియా టుడే ప్రతినిది**

పట్టణం కిసాన్ గల్లి లో ఉన్న పాత గ్రామీణ పోలీస్ పక్కన ఉన్న క్యాంప్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ ఐఏఎస్ డా.జి.జానకి షర్మిల అధికారి బుధవారం భైంసా పట్టణంకు రానున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యాంప్ కార్యాలయంలో ఉంటారని స్థానిక పోలీస్ అధికారులు వెల్లడించారు. ప్రజల నేరుగా ఎస్పీ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు అని సత్వరమే న్యాయం పొందే అవకాశం ఉందని పోలీస్ అధికారులు కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియగం చేసుకోవాలనే పోలీస్ అధికారులు అన్నారు.



# శాస్త్రీయ వ్యవసాయ సాగుతో అధిక దిగుబడి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 5, 2026:**
వ్యవ సాయ సాగులో శాస్త్రీయ విధా నాలు అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో రైతు వారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉద్యాన పంటల, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి హాజరై చెన్నూరు నియోజకవర్గ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సాగులో శాస్త్రీయ పద్ధతులను తబలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట సాగు చేయడం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి వ్యాపార, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని, ఒకే రకమైన పంట సాగు చేయడం ద్వారా భూసారం తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో రా రైస్ కు డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో రైతులు సన్న రకం వడ్ల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని, తక్కువ సాగునీటిని వినియోగించి అధిక దిగుబడి పొందే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి పంట మార్పిడి, సాగు విధానం, పంటల రకాలు ఇతర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ పంట సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని తెలిపారు. పంట సాగు సమయంలో అవసరం మేరకు మాత్రమే యూరియా, డి ఎ పి వినియోగించాలని, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు అందుబాటులో ఉంటారని, పంట సాగులో ఏమైనా అవసరమున్నట్లయితే అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన కిట్లను అందజేశారు. అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని సోమనపల్లిలో తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేగాం గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**- ప్రతిరోజూ ఎస్సై గ్రామంలో విజిట్స్ చేయాలి**

**- దేగాంలో బెల్ట్ షాప్ రెస్టారెంట్లు పేరు చెప్పి దాబాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు**

**- కిరాణా దుకాణంలో గుట్కా ప్యాకెట్లు మత్తు పదార్థాలు అమ్మరాదు**

**- గ్రామ సర్పంచ్ విడిసి సభ్యులు**

**భైంసా మే 05 మీడియా టుడే ప్రతినిధి**
విడిసి గ్రామ ప్రజలు కలసి మంగళవారం గ్రామ పంచాయతీ వద్ద మత్తు పదార్థాలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై సుప్రియ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి మాట్లాడుతూ కిరాణా దుకాణాలలో మత్తు పదార్థాలు అమ్మకూడదు అని సిగరెట్స్ పొగ పదార్థాలు మైనరాలకు ఇవ్వరాదు అనిసూచించారు. గ్రామంలో మత్తు పదార్థాలు సేవించి పాఠశాల ఆవరణలో బాటిల్స్ పగలగొడ్డటం చేస్తున్నారని దీనికి అరికట్టే బాధ్యత ప్రజలు పైన ఉందని అన్నారు.తల్లిదండ్రులు మంత్రం పిల్లలకు మత్తు పదార్థాలు అలవాట్లు చేస్తున్నారు అని పిల్లలకు క్రమశిక్షణగా పెంచాలని కోరారు.లింగన్న మాట్లాడుతూ దేగాం గ్రామంలో మద్యం మత్తులో 31 వ మంది ఆత్మహత్యలు చేసుకున్నారు అని గ్రామంలో జిల్లా జడ్జి దత్తత తీసుకున్న విషయాన్ని తెలియ జేశారు.మైనర్లు కూడా మద్యం సేవిస్తున్నారు వారి యొక్క భవిష్యత్ నాశనం అవుతున్నాయని సూచించారు. లక్ష్మణ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు పైన ఉందని ఇప్పుడున్న పిల్లలకు పెద్దలు అంటే గౌరవం లేకుండా పోయిందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు డబ్బులు ఇచ్చి దుకాణంకు పంపరాదు పిల్లలు ఏం చేస్తున్నారు అని దానిపై నిఘా పెట్టాలని అన్నారు.గ్రామ పోలీస్ స్టేషన్ ఎస్సై దేగాం గ్రామంలో పది రోజులు పాటు విజిట్ చేయాలని గ్రామ పోలీస్ అధికారిగా నియమించాలని కోరగా ప్రతి రోజు గ్రామానికి విజిట్ చేస్తూనే ఉన్నాను అని ఎస్సై సుప్రియ పేర్కొన్నారు. వార్డ్ మెంబర్లు సాయినాథ్ మాట్లాడుతూ గ్రామంలో రెస్టారేట్లు దాబాలు పేరు చెప్పుకొని మద్యం విచ్చలవిడిగా అమ్ముతు న్నారని గ్రామంలో మద్యం ఎరులు పారుతున్నాయి దీనిని అరికట్టకపోతే శవాలు చూసే రోజులు వస్తాయి అని అన్నారు. కల్లు దుకాణం వద్ద 13 సం.రాలు ఉన్న మైనర్లు గంజాయి సేవిస్తున్నారు దీనిని అరికట్టే బాధ్యత గ్రామ ప్రజలు మీద ఉందని అన్నారు. నరేష్ మాట్లాడుతూ గ్రామంలో కొన్ని రోజులు తరవాత కల్లు దుకాణం వద్ద భైంసా నుంచి కొందరు వచ్చి గంజాయి విగ్రయిస్తున్నారు, అతనికి పోలీసులకు అప్పగించమని గురు చేశారు. ఎస్సై సుప్రియ మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు ఉండడంతో ఎక్కవ ఆక్సిడెంట్లు జరుగుత ున్నాయి గ్రామానికి ప్రతిరోజు విజిట్ చేస్తున్నాను అని అన్నారు .మత్తు పదార్థాలకు తల్లిదండ్రులు మూల కారణం అవుతున్నారు. డబ్బులు ఇచ్చి కల్లు దుకాణం కు పంపిస్తున్నారు. భైంసా ఒక వ్యక్తి డ్రగ్స్ కు అలవాట్లు పడి మనిషికి హత్య చేశాడు అని గుర్తు చేశారు. డ్రగ్స్ తీసుకోవడం చాలా ప్రమాదం గ్రామంలో చాలా మంది పిల్లలు చదువుకు దూరం ఉండి డ్రగ్స్ కు అలవాట్లు పడ్డారని తల్లి దండ్రులు పిల్లల ఏం చేస్తున్నారు అని దృష్టి పెట్టీ క్రమశిక్షణగా పెంచాలని కోరారు.కొంది మందికి రిమాండ్ కు పంపిస్తే డ్రగ్స్ కు అలవాట్లు పడ్డవారు జైలులో పిచ్చివాడికి ప్రవర్తిస్తున్నారు అప్పుడు వారికి కొద్దిగా కల్లు తగిపిస్తే మంచిగా ప్రవర్తిస్తున్నారు అని అన్నారు.ఈ గ్రామం నుంచే ఒక్కరికి ఫోక్స్ చట్టం కేసు నమోదు అయిందని గుర్తు చేశారు.మద్యానికి బానిసై 31 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు,మత్తు పదార్థాలకు అరికట్టే బాధ్యత యూత్ వాళ్లకు ఉందని మాకు యూత్ సపోర్ట్ ఉండాలని గ్రామ పెద్దలు యూత్ వాళ్ళు లకు సపోర్ట్ గా ఉండాలని కోరారు. 8: 30 నిమిషాలకు కల్లు దుకాణలు బంద్ చేపిస్తున్నామని పిల్లలకు డ్రగ్స్ కు దూరం పెట్టే బాధ్యత తల్లిదండ్రులు మీదనే ఉందని అన్నారు. మైనర్లు కు వాహనాలు ఇవ్వరాదు అని దుకాణదారులు యాజమాన్యం లకు పిల్లలకు మత్తు పదార్థాలు ఇవ్వరాదని విడిసి సభ్యులు తయారు చేసిన గోడ పత్రికలు పలు కిరాణా దుకాణాలకు అట్టించారు. అనంతరం విడిసి సభ్యులు గ్రామ ప్రజలు కలసి ఎస్సై సుప్రియ శాలువాతో సత్కరించారు. ఎస్సై చేతులు మీదుగా కిరాణా దుకాణాల యజమానులకు గోడ పత్రికలు ఇచ్చి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు విడిసి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ - ఫీల్డ్ స్థాయిలో సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలి**

**త్రాగునీటి సమస్యలపై తక్షణ స్పందన అవసరం**

**-డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పైప్‌లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు.మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు.ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని, గ్రామాలు, మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్‌ఓలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, సిపిఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మిషన్ భగీరథ ఎస్ఈ, ఈఈ, ఎస్ఈ పి.హెచ్., గ్రౌండ్ వాటర్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఏపిడిలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రెండవ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరైనా దేగాం సర్పంచ్



**భైంసా మే 05 మీడియా టుడే ప్రతినిధి**
తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లో నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమనికి దేగాం సర్పంచ్ సిరం సుష్మా రెడ్డి హాజరయ్యారు. ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఫైనాన్స్ కమిషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నుండి ఇద్దరు సర్పంచులకు ఎంపిక చేశారు. ఈ రీజనల్ స్థాయి సమావేశానికి జిల్లా నుండి అధికారులు, కొందరు ప్రజా ప్రతినిధులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల నుండి పలు సలహాలు సూచనలు స్వీకరించారు.ఈ సందర్భంగా సుష్మ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో చేస్తున్న పనులను వివరించారు. సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పగా ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సర్పంచ్ ను అభినందించారు. తాను చేస్తున్న పనులకు అధికారులు ప్రోత్సహించి జిల్లా నుండి పంపినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# దేగాంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**భైంసా మే 05 మీడియా టుడే ప్రతినిధి**
భైంసా మండలం దేగాం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి మంగళవారం ప్రారంభి ంచారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరలు పొందాలన్నారు. ఐకెపి సిబ్బంది రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2369 రూపాయల మద్దతు ధర ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**సాదాబైనామా పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ,మే 05, మీడియా టుడే న్యూస్:-**
భూ భారతి పెండింగ్ దర ఖాస్తు లను త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అదికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం భూ భారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్హాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, ఎప్పటికప్పుడు వస్తున్న దరఖాస్తు లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.సాదాబైనామా కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా ధృవీకరించాలన్నారు. భూ సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, ఆదాయ పత్రాలు, తదితర వివరాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించి, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షించారు నిర్వహించి, నివేదికలు సమర్పించాలన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారులు సమస్యాత్మక కేసులను జిల్లా స్థాయికి పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపర్‌కు లక్కవరంలో ఘన సన్మానం



**అనంతగిరి ఏప్రిల్5 మీడియా టుడే-:**
అనంతగిరి మండలం శాంతినగర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మాదా ప్రణీత పదో తరగతి ఫలితాల్లో 562 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.లక్కవరం గ్రామానికి చెందిన ఆమె తండ్రి లారీ డ్రైవర్‌గా,తల్లి కూలీగా జీవనం సాగిస్తున్నారు.నిరుపేద కుటుంబం నుంచి వచ్చి మండల టాపర్ గా నిలిచిన ప్రణీత కు గ్రామ పెద్దల సమక్షంలో ఆ గ్రామ సర్పంచ్ ఆళ్ల నవ్య సరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సాధించిన ఈ విజయం మండలంలోనే లక్కవరం గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,గోండ్రియాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి,పంచాయతీ సెక్రెటరీ త్రివేణి,పాలకవర్గ సభ్యులు పిల్లి జానయ్య,కబీర్ సాహెబ్,కంకణాల యాలాద్రి,కందుల బాలస్వామి,మసి శ్రీరాములు,అంగన్వాడి టీచర్ మనోహరి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
బుధవారం మే 06, 2026

# అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్, మే04(మీడియా టుడే):-** అంగన్ వాడి సేవల్లో పారదర్శకతకు వాటి కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు . మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నియోజక వర్గంలోని 334 మంది అంగన్వాడి టీచర్లకు స్థానిక అంబేద్కర్ కళాభవన్ లో స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి తాను ప్రత్యేక చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 334 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, వాటిలో కొన్ని కేంద్రాలకు భవనాల కొరతతో పాటు ఇతర సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంగన్వాడి సిబ్బంది తమ కేంద్రాలకు సంబంధించిన ఏ సమస్యలైనా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని, జూన్ నెల నుంచి వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరియు ఎస్వీఎస్ ఆసుపత్రిలో ఉచితంగా ప్రసవం చేసుకోవచ్చని, ప్రసవానంతరం వారికి అవసరమైన యెన్నం హెల్త్ కిట్లు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 1000 యెన్నం హెల్త్ కిట్లు పంపిణీ చేశారు. ఈ విషయాన్ని అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామస్థులకు తెలియజేయాలని సూచించారు. పేద మరియు బలహీన వర్గాల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అధిక ఖర్చు పెట్టకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం పొందాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, బస్తీలలో నివసించే ప్రజలకు ఈ సమాచారం చేరవేయాలని కోరారు. అంగన్వాడి సిబ్బందికి అందజేసిన స్మార్ట్ ఫోన్ల ద్వారా పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే యాప్ ద్వారా పిల్లల హాజరు, వివరాలు రియల్ టైమ్‌లో నమోదు కావడంతో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలంటే ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్

**మహబూబ్‌నగర్,మీడియా టుడే ప్రతినిధి. మే05:-** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై హన్వాడ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయినోని పల్లి గ్రామ సర్పంచ్ నర్సింహులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక మంది కాంగ్రెస్ వైపు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మునిగిపోయే పడవ అని, అది ఏ క్షణంలో అయినా మునిగిపోయే అవకాశం ఉందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే కృతనిశ్చయంతో ఉన్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, వంకం



యాదిరెడ్డి, నవనీత, సర్పంచ్ శ్రీనివాస్, నాయినోనిపల్లి గ్రామ అధ్యక్షులు తిరుపతయ్య, పారెపల్లి మోహన్, కతలయ్య, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండండి

## -లక్ష్యంపై దృష్టి పెట్టండి - చిన్న వయసులోనే అపూర్వ అవకాశం -ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్. మే05(మీడియా టుడే):** -మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూవిద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి లక్ష్యసాధన కోసం అంకితభావంతో కృషి చేస్తే విజేతలుగా నిలుస్తారని జిల్లా ఎస్పీ జానకి అన్నారు. డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ల్యాబ్ ఆధ్వర్యంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో జరిగిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను బీటెక్ చదివిన తర్వాత మాత్రమే పెద్ద పెద్ద సంస్థల్ని సందర్శించే అవకాశం దొరికిందని ఇప్పుడు డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ కలాం ల్యాబ్ కృషి కారణంగా తొమ్మిదో తరగతిలోని ప్రఖ్యాత డిఆర్డీఓ లాంటి సంస్థలను సందర్శించే అవకాశం లభించడం అదృష్టమన్నారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో నేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని మంచి విషయాలపై దృష్టిని సారించాలని ఎస్పి అన్నారు. మానసిక ఒత్తిడి నుంచి బయటపడాలంటే ప్రతిరోజు యోగా సాధన మరవద్దని విద్యార్థులకు సూచించారు. వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులతోపాటు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్పి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ కమిటీ అధ్యక్షులు జనార్ధన్ కోశాధికారి నర్సప్ప డ్రీం కోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి ఎన్ వెంకటేశ్వర్లు టిఎన్ శ్రీధర్ సభ్యులు మల్లప్ప గుముడాల చక్రవర్తి గౌడ్ ఆంజనేయులు అనురాధ శ్రావణి శోభారాణి సురేఖ తదితరులు పాల్గొన్నారు. 12 రోజుల పాటు జరిగిన వేసవి శిక్షణ శిబిరానికి తెలంగాణలోని ఆదిలాబాద్ రాజన్న సిరిసిల్ల సిద్దిపేట్ వికారాబాద్ జిల్లాలతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు 110 మంది విద్యార్థులు శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు.

# అయిల్ ఫామ్ పంటతో అధిక లాభాలు పొందండి



**భైంసా మే 05 మీడియా టుడే ప్రతినిది** రైతులు అయిల్ ఫామ్ పంటను వేసి అధిక లాభాలు సాధించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు ,మంగళవారం భైంసా పట్టణం లో ఉన్న శ్రీ బంకెట్ హల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అయిల్ ఫామ్ పంట వేయాలని రైతులను ప్రోత్సహిస్తున్నారు. రైతులకు సబ్సిడీ ఇచ్చి అందుకుంటున్నారు అని అన్నారు.రైతులు ఫామ్ ఆయిల్ సాగు చేసి లాభాలు పొందాలని నియోజకవర్గంలో 4200 ఎకరాలలో పంటను వేశారని అన్నారు. మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చాన్నారు. 20 వేల ఎకరాల వరకు పంట సాగు చేస్తే భవిష్యత్తులో మన ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీ వచ్చే అవకాశం ఉందన్నారు.రైతులకు ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఎన్నో పథకాలు ఉన్నాయని అధికారులు రైతులకు వివరించాలని అన్నారు. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడితే ప్రజల ఆరోగ్యానికి ప్రమాదమని అన్నారు. అనంతరం రైతులకు సన్మానించారు .కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ బాలు నాయక్, ఎడిఎ లు వీణ శ్రీనివాస్ రాజు, ఉద్యానవన శాఖ అధికారి జావీద్ పాషా, వ్యవసాయ శాఖ అధికారులు,, పలువురు సర్పంచ్ లు రైతులు పాల్గొన్నారు..

# గానుగబండలో బీజేపీ శ్రేణుల సంబరాలు



**మీడియా టుడే గరిడేపల్లి మే5:** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాగంగా మూడు రాష్ట్రాల్లో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా గానుగబండ గ్రామంలో బీజేపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.బీజేపీ గ్రామ ప్రముఖ్ బోడపట్ల వెంకటేశ్వర్లు (మోడీ) ఆధ్వర్యంలో గ్రామంలో, బీజేపీ కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి,ప్రధాన కూడలిలో, పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోడపట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఐదు రాష్ట్రాల ఫలితాలు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. దేశాభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు, పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ప్రజలు విశ్వాసం ఉంచారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయాలు రాబోయే కాలంలో మరింత బలమైన పాలనకు మార్గదర్శకంగా నిలుస్తాయని, పార్టీ మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ నరేష్, ఈద వెంకటేష్, ఈద నర్సింహారావు, పంగ నరసింహారావు, పంగ వేణు, ఈద పవన్, ఈద నవీన్, ఈద నరేష్, చింతల చెరువు శ్రీకాంత్, వనపర్తి రమేష్, తాళ్ళ రమేష్ మరియు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితోనే రూ. 8 కోట్లు మంజూరు



**మెదక్ జిల్లా (మీడియా టుడే)** అర్బన్ చాలెంజ్ ఫండ్ పట్టణంలో ఏర్పాటు కానున్న 24.30 ఎకరాల వెంచర్ వాణిజ్య, నివాస, బహుళ అంతస్థుల నిర్మాణానికి శ్రీకారం మెదక్ జిల్లా కేంద్రానికి తలమాణికంగా మాడ్రన్ వెంచర్ ఏర్పాటు చేసుకోబుతున్నందున ఎంతో సంతోషంగా ఉందని మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధికభూపతిరాజ్ అన్నారు. సోమవారం మున్సిపల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ భూపతి, తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.మెదక్ జిల్లా కేంద్రం సమీపంలో పిల్లికొట్టాల్ శివారులో 24.30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబోయే వెంచరు అర్బన్ చాలెంజ్ ఫండ్ క్రింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్రముఖులతో కలిసి ఊకల్ రైతు సహకార పరపతి సొసైటీ సందర్శన

## -ఖమ్మం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు తన రెండు రోజుల ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం గీసుకొండ మండలం ఊకల్ రైతు సహకార పరపతి సొసైటీని సందర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మొక్కజొన్న రైతులతో ముచ్చటించి వారి సాధక బాధకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తదితర నాయకులు ఉన్నారు


# సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా

## - బచ్చలకూరి కృష్ణ



**మీడియా టుడే గరిడేపల్లి మే5:** రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బచ్చులకూరి కృష్ణ నియమించ బడ్డారుబచ్చులకూరి కృష్ణ గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందినవారుమొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల చురుకైన కార్యకర్తగా,గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, హుజూర్నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా, బూత్ ఎన్రోలర్ గా, పనిచేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రియ శిష్యుడుగా అంచలంచెలుగా ఎదిగారు.కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గా నియమించబడినందుకు సహకరించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారికి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య గారికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు,ప్రజాప్రతినిధులకు,అందరికి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# నవోదయకు ఎంపికైన ఆర్యన్



**యాచారం, మే5:(మీడియా టుడే)** జవహర్ లాల్ నవోదయ విద్యాలయానికి మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన మడ్డి ఆర్యన్ అనే విద్యార్థి ఎన్నికయ్యారు. నవోదయ విద్యాలయ సమితి రెండో విడత ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. రెండో విడత ఎంపికలో భాగంగా ఆర్యన్ నవోదయ పాఠశాలకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా నవోదయ పాఠశాలకు ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపికైన ఆర్యన్ పలువురు అభినందించారు.

# హైకోర్టుఆదేశాలమేరకుసొసైటీ చైర్మన్ గాబాధ్యతలుస్వీకరించిన నాగుబండి శ్రీనివాసరావు



**నేలకొండపల్లి మే5మీడియాటుడే** నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి సొసైటీ చైర్మన్ గామాజీ సొసైటీ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. సొసైటీ అధ్యక్షుల పదవీకాలం డిసెంబర్ 19. 2025న ముగిసింది. ప్రభుత్వం సొసైటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించక పోవడంతో ఇప్పటివరకు అధ్యక్షుల పాలన లేకుండానే కొనసాగింది. రానున్నది వ్యవసాయ సీజన్ కావడంతో సొసైటీలకు పాలకవర్గం లేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని. హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందిఈ మేరకు గతంలో ఉన్న చైర్మన్ లనేతిరిగి ఎన్నికలు జరిగేంత వరకు కొనసాగించాలని ఆదేశించడంతో నాగు బండి శ్రీనివాసరావు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న వర్షాకాలంలో రైతులకుఅవసరమైన ఎరువులువిత్తనాలు సకాలంలో అందించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. గతంలో మాదిరిగానే రైతులు సిబ్బంది సహకరించాలని ఆయనకోరారు.

# జనగణన విధులకు సిద్ధం: ఉపాధ్యాయులకు సామగ్రి పంపిణీ



**కుల్కచర్ల,మే05(మీడియా టుడే):**
జనగణన (సెన్సస్) ప్రక్రియలో భాగంగా, ఎన్యూమరేటర్లుగా విధులు నిర్వహించనున్న కుల్కచర్ల మండల ఉపాధ్యాయులకు అధికార యంత్రాంగం మండల తహశీల్దార్ మనోహర్ చక్రవర్తి సామాగ్రి పంపిణీని చేశారు.మండల కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించి, అనంతరం గణన సామగ్రిని అందజేశారు.తహశీల్దార్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు ఉపాధ్యాయులకు గణన ఫారాలను ఎలా పూరించాలి, యాప్‌ను ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి సేకరించాల్సిన సమాచారంపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ నెల 10 తేదీ నుండి జూన్ 11తేది వరకు జనగణన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడు ఎకరాల మొక్క జొన్న పంట దగ్ధం

**తానూర్ మే 05 మీడియా టుడే ప్రతినిధి**



తానూర్ మండలం భోంద్రాట్ గ్రామంలో రైతు సుదర్శన్ మొక్క మూడు ఎకరాల మొక్క జొన్న పంట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పంట మొత్తం కాలిపోవడంతో రైతు కుటుంబం బోరున ఏడ్చారు. చేతికి వచ్చిన పంట కాలిపోయింది, దాదాపు 2 లక్షల నష్టం జరిగిందని వారు అన్నారు. అధికారులు ఆదుకోవాలని కుటుంబం సభ్యులు కన్నీరు కారుస్తూ వేడుకున్నారు.

## పెరుగుతున్న ఎండ తీవ్రత దృశ్య ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే5:**
పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రమాదకరమని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ప్రత్యేకించి చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, గుండెతదితర వ్యాధులు న్నవారు మరియు కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ రక్షణ చాలా ప్రాధాన్యతని, అందరూ వేసవి జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవిలో డీహైడ్రేషన్ సమస్య అధికంగా ఉంటుందని, రోజుకు కనీసం 12--15 గ్లాసుల నీరు త్రాగాలని సూచించారు. భోజనం మితంగా చేయాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటికి వెళ్లకుండా నీడలో ఉండేలా చూసుకోవాలని అన్నారు.గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండ సంబంధిత సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వీరు త్వరగా డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆల్కహాల్, సిగరెట్లు, కార్బొనేటెడ్ పానీయాలను దూరంగా ఉండాలని సూచించారు.ఎండలో బయటికి వెళ్లేటప్పుడు కళ్లకు సన్ గ్లాసెస్, తలకు టోపీ లేదా కాటన్ గుడ్డ వంటివి ధరించాలన్నారు. ఉదయం 11 గంటల లోపు మరియు సాయంత్రం 4 తరువాత మాత్రమే బయటకు వెళ్లాలని, వేడి వాతావరణంలో పని చేసే వారు ప్రతి 20 నిమిషాలకు ఒకసారి ఐదు నిమిషాలు నీడలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ఆహారంలో ద్రవ పదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, కారం మసాలాలు తగ్గించాలని తెలిపారు. ప్రయాణాల సమయంలో సోడియం, ఎలక్ట్రోలైట్ ద్రావణాలు తీసుకోవడం మంచిదని సూచించారు. పుచ్చకాయ, కీరదోస, ఖర్జూరం, తాటి ముంజలు, బీరకాయ, పొట్లకాయ వంటి నీటి శాతం అధికంగా ఉన్న పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలు జ్వరం, తలనొప్పి, నీరసం, కళ్ళు తిరగడం, వాంతులు, విరోచనాలు, నోరు ఆరిపోవడం, అపస్మారక స్థితి, కలవరింతలు వంటి లక్షణాలు కనిపిస్తాయని, అలాంటి పరిస్థితుల్లో బాధితుడిని వెంటనే చల్లటి నీడ ప్రదేశానికి తరలించి, తక్షణ వైద్య సహాయం అందించాలని సూచించారు.వేసవిలో రక్షణ కోసం తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తరచుగా తాగాలని, లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.అలాగే అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు,గ్రామపంచాయతీలు, ఆశా సబ్ సెంటర్లు తదితర ప్రాంతాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు వాటిని సద్వినియోగం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

## రాయలకుపుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపినజెర్రిపోతులఅంజని బచ్చలకూరినాగరాజు



**నేలకొండపల్లి మే 5 మీడియా టుడే**
తెలంగాణరాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్.రాయలనాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రయువజనకాంగ్రెస్.కార్యదర్శి జెర్రిపోతుల అంజలి. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చల కూరి నాగరాజు మంగళవారంఖమ్మంలోని రాయల నాగేశ్వరరావు నివాసంలో ఆయన్ను కలిసి పుష్పగుచ్చంఅందజేసిశాలువాతోఘనంగాసత్కరించిశుభాకాంక్షలు తెలియజేశారు. రాయలకు భవిష్యత్తులోమంచి పదవులురావాలని ,ప్రజాక్షేత్రంలో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సేవ చేయాలనివారు ఆకాంక్షించారు.

# కాంటాలు త్వరగా పూర్తి చేయాలి

**ధాన్యం బస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలి**

**రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి - రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ, మే 05, మీడియా టుడే న్యూస్:-**
కాంటాలు త్వరగా పూర్తి చేసి, ధాన్యం బస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కేంద్ర నిర్వాహకులను అదేశించారు. మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్ర పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం, అలాగే అదే మండలంలోని కంచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పీఏసీఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ధాన్యం బస్తాల కాంటా ఎంత వేస్తున్నారు? కేంద్రాలకు లారీలు సకాలంలో వస్తున్నాయా? తాడిపత్రిలు సరిపడా నిల్వలు ఉన్నాయా? అని కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవాంతరాలు లేకుండా రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు సమృద్ధిగా అందుబాటులో ఉండాలని, రవాణా ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సూచించారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే తూకం వేసి, ఆలస్యం లేకుండా, రైతులు వేచి చూసే పరిస్థితి రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు.తేమ శాతం నిర్ధారణ ప్రకారం ధాన్యం స్వీకరించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఎటువంటి ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని ఆదేశించారు.కేంద్రాల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, రికార్డులు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అదే విధంగా కేంద్రాల్లో గల రైతులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం రఘునాథపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ నేపథ్యంలో ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలించారు.కేంద్రంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి ఆరోగ్య సమస్యలను, క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరు కావడం, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని సూచించారు.అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వైద్యులు, నర్సులు ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్.మే05 (మీడియా టుడే ప్రతినిధి):**
-మహబూబ్‌నగర్ జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్టు దయాకర్‌కు పది వేయిల రూపాయలు. అలాగే ఇటీవల విధి నిర్వహణలో మరణించిన సీనియర్ జర్నలిస్టు దాసరి నర్సింహులు కుటుంబానికి పది వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘం తరుపున ఎమ్మెల్యే మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సోదరులకు , వారి కుటుంబ సభ్యులకు ప్రైవేటు ఆసుపత్రులలో ఉచిత ఓపి అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిజాలను నిర్భయంగా పత్రికా రూపంగా పాఠకులకు తెలియజేయాలి అన్నారు. అదేవిధంగా పత్రిక రంగం పైన ప్రజలకు ఎంతో విశ్వాసంగా ఉన్నారు. వాటిని కాపాడుకునే బాధ్యత జర్నలిస్టుల పైన ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కోశాధికారి రఘు, నాయకులు రమాకాంత్, సతీష్, తిరుపతయ్య, జనార్ధన్, రాము, క్యూ న్యూస్ రఘు, సతీష్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉప్పల్‌లో ట్రాఫిక్ మళ్లింపులు

**మే 6న ప్రత్యేక ఆంక్షలు... ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని సూచన**

**ఉప్పల్, మే 5 (మీడియా టుడే ప్రతినిధి):**
భారత ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)--2026 క్రికెట్ మ్యాచ్‌లు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఏప్రిల్ 5, 13, 18, 21 మరియు మే 3, 6, 22 తేదీల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక మళ్లింపులు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేకంగా మే 6న సన్‌రైజర్స్ హైదరాబాద్--పంజాబ్ కింగ్స్ మధ్య జరిగే మ్యాచ్ సందర్భంగా ప్రేక్షకుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందని, మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నాగోల్--హబ్సిగూడ, బోడుప్పల్--అంబర్‌పేట్ మార్గాల్లో ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతుందని అధికారులు వెల్లడించారు.ఈ క్రమంలో లారీలు, డంపర్లు, టిప్పర్లు, నీటి ట్యాంకర్లు, ట్రాక్టర్లు, ప్రైవేట్ బస్సులు తదితర భారీ వాహనాలపై మళ్లింపులు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్, ఎల్‌బీనగర్, తార్నాక, రామంతాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లిస్తామని తెలిపారు.వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వచ్చే భారీ వాహనాలు బయటి వలయ రహదారి ద్వారా ప్రయాణించాల్సి ఉంటుందని, అలాగే హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే




వాహనాలు ఎల్‌బీనగర్--హయత్‌నగర్ మార్గాన్ని అనుసరించాలని సూచించారు. పార్కింగ్ ఏర్పాట్లుమ్యాచ్ సందర్భంగా స్టేడియం పరిసరాల్లో ఐదు ప్రధాన పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో నాలుగు స్టేడియం బయట సాధారణ ప్రజల కోసం ఉండగా, ఒకటి మాత్రమే ప్రత్యేక అనుమతి కలిగిన వాహనాలకు కేటాయించారు. అనుమతి పత్రం లేని వాహనాలను చెక్‌పోస్టుల వద్ద అనుమతించబోరని స్పష్టం చేశారు.ప్రజలకు సూచనలుప్రజలు వీలైనంతవరకు వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు వంటి ప్రజా రవాణా సదుపాయాలను వినియోగించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకొని ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.

# బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

**రాపన్‌పల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలన**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 05,2026:**
బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్, మంచిర్యాల జోన్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపన్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించి విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని,భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.సిబ్బంది ఆరోగ్యం,భద్రత దృష్ట్యా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సూచించారు.పండుగ సమయంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ తో పాటు చెన్నూర్ సిఐ. బన్సీలాల్,కోటపల్లి ఎస్ఐ.రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో బోర్ మరమత్తులు



**ములుగు ప్రతినిధి మే 05 (మీడియా టుడే)**
ములుగు మున్సిపాలిటీలోని బండారుపల్లి 12వ వార్డు స్మశాన వాటిక బోరు మరమ్మతుకు మున్సిపల్ కౌన్సిలర్స్ చోరువా తీసుకున్నారు గత కొంతకాలంగా 12వ వార్డు లో గల స్మశాన వాటికలో బోరు బావి పని చేయకపోవడంతో అంత్యక్రియలకు వచ్చే ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక నేతలు మరియు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించారు. ములుగు మున్సిపాలిటీకి చెందిన టెక్నికల్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టి, మోటార్ మరియు ఇతర సాంకేతిక లోపాలను సరిదిద్ది బోరును పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది ప్రత్యక్షంగా పర్యవేక్షించి పనులు విజయవంతంగా పూర్తయ్యేలా చూశారు. ప్రజల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అత్యవసరమైన స్మశాన వాటికలో నీటి సౌకర్యం మళ్లీ అందుబాటులోకి రావడంతో వార్డు ప్రజలు మున్సిపల్ యంత్రాంగానికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు

# ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత తప్పనిసరి

**ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి - కలెక్టర్ అంకిత్.**

**చర్ల పర్యటనలో కొనుగోలు కేంద్రం, గృహ నిర్మాణాలు, ఆసుపత్రిపై తనిఖీలు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బ్యూరో వాసు, మే 05(మీడియా టుడే):** చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సత్యనారాయణపురం గ్రామంలోని పెద్దపల్లి --ముమ్మిడివరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, కొనుగోలు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టార్పాలిన్లు, హమాలీలు, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ధాన్యం లోడింగ్ కోసం తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని, అకాల వర్షాల నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని తెలిపారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్, పునాది నుంచి స్లాబ్ వరకు ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. నిర్మాణ సామగ్రి నాణ్యంగా ఉండేలా చూసుకోవాలని, పనుల్లో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. గ్రామంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసి గడువులో పూర్తి చేయాలని సూచించారు.తదుపరి చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మేటర్నిటీ వార్డు, దయాలసిస్ యూనిట్, ఓపీ విభాగం తదితర సేవలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మందుల నిల్వలు సమృద్ధిగా ఉంచాలని, రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు.ఆసుపత్రిలో త్రాగునీటి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలపై 108 సిబ్బందితో సమీక్ష నిర్వహించి సమయానికి స్పందించాలని సూచించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, గృహ నిర్మాణ శాఖ అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై రైస్ మిల్లర్ల దోపిడీకి చెక్

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలే రక్ష!**

**"ప్రైవేట్ మిల్లర్ల వద్దకు వెళ్లొద్దు... మోసపోతారు" -- నిర్మలా జగ్గారెడ్డి గట్టి హెచ్చరిక.**

**సదాశివపేట--కొండాపూర్ మండలాల్లో భారీగా వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**క్వింటాల్‌కు ?500 బోనస్‌తో రైతులకు లాభదాయకమైన అవకాశం**

**పీఏసీఎస్ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా సదుపాయాలు -- రైతులకు నేరుగా లాభం**



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి,మే, 5. సంగారెడ్డి జిల్లాలో రైతులకు మేలు చేసే కీలక చర్యలు వేగంగా అమలవుతున్నాయి. వడ్ల కొనుగోలులో ప్రైవేట్ రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సదాశివపేట, కొండాపూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.సదాశివపేట పట్టణంలోని మార్కెట్ కమిటీతో పాటు మండలంలోని నందికంది గ్రామంలో, అలాగే కొండాపూర్ మండలంలోని మారేపల్లి, కొండాపూర్, తేర్పోల్, గొల్లపల్లి, మాల్కాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. రైతులకు సులభంగా చేరుకునేలా ఈ కేంద్రాలను గ్రామ స్థాయిలోనే ఏర్పాటు చేయడం విశేషం.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులకు కీలక సూచనలు చేశారు. ప్రైవేట్ మిల్లర్లు తక్కువ ధరలు చెప్పి రైతులను మోసం చేసే ప్రమాదం ఉందని, అటువంటి పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రం పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని, సరైన ధరతో పాటు అదనపు ప్రయోజనాలు కూడా లభిస్తాయని వివరించారు.ప్రత్యేకంగా సన్న బియ్యం అమ్మే రైతులకు క్వింటాల్‌కు ?500 బోనస్ అందిస్తుండటంతో ఇది రైతులకు అదనపు ఆదాయం తీసుకువచ్చే అవకాశంగా మారిందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని పిలుపునిచ్చారు.గ్రామీణ స్థాయిలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులు దూర ప్రయాణాలు చేయాల్సిన అవసరం లేకుండా పోతుందని, రవాణా ఖర్చులు తగ్గుతాయని అధికారులు తెలిపారు. ఈ చర్యలతో రైతులకు సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేని నర్సింహ రెడ్డి, వైస్ చైర్మన్ కంది కృష్ణ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సిద్దన్న, వ్యవసాయ శాఖ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ల కక్కుర్తి వల్లే ఘట్‌కేసర్ వంతెన జాప్యం: ఏనుగు సుదర్శన్ రెడ్డి

**17 ఏళ్లుగా ప్రజల ఆశలతో పాలకుల ఆటలు -కాంగ్రెస్ నాయకుల 20% కమిషన్ల దందాపై ఆగ్రహం**

**ఎమ్మెల్యే మల్లారెడ్డికి బీజేపీ సవాల్.. మా డాక్యుమెంట్లు షూరిటీగా పెట్టి నిధులు ఇప్పించండి!**



**మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 05):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్‌కేసర్ ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కమిషన్ల రాజకీయం మరియు నిర్లక్ష్యమే కారణమని మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.?భారతీయ జనతా పార్టీ స్థానిక అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ప్రాంతంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వంతెన వద్ద స్థానిక నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

**17 ఏళ్ల నిర్లక్ష్యం - పాలకుల వైఫల్యం**

సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. "గత 17 ఏళ్లుగా వంతెన నిర్మాణం సాగుతూనే ఉండటం ఘట్‌కేసర్ ప్రజల పట్ల పాలకులకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. గత 20 ఏళ్లుగా అధికారాన్ని అనుభవించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ సమస్యను గాలికొదిలేశాయి. ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తొచ్చే ఈ పార్టీలకు, సామాన్యుల కష్టాలు పట్టవా?" అని ప్రశ్నించారు.

**మల్లారెడ్డికి బహిరంగ సవాల్**

స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తీరుపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మాయమాటలతో కాలయాపన చేయడం ఆపండి. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకుండా డాక్యుమెంట్ల సాకు చూపడం సరికాదు. ప్రజల కోసం అవసరమైతే మా ఆస్తుల డాక్యుమెంట్లు షూరిటీగా తీసుకోండి, కానీ వెంటనే డబ్బులు ఇప్పించి పనులు పూర్తి చేయించండి" అని సవాల్ విసిరారు.

**20 శాతం కమిషన్ల ఆరోపణ**

కాంగ్రెస్ నాయకులపై కూడా సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. పనులు జరగాలంటే 20 శాతం కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటని, ప్రజల అవసరాల కంటే స్వార్థ ప్రయోజనాలకే వారు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు.ఘట్‌కేసర్ ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, వెంటనే వంతెన పనులు ప్రారంభించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి చెల్లాక శ్రీధర్, ఉపాధ్యక్షులు పడిగా వీరేశం, యువ మోర్చా నాయకులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా నేత బాల నరసింహ, కోశాధికారి పవన్ సింగ్, సీనియర్ నాయకులు దేశం అభిమన్యు గౌడ్, పల్లె ఆంజనేయులు, లంబ పవన్, శోభన్ బాబు, గుండె నరేష్, రమేష్ నాయుడు మరియు బూత్ అధ్యక్షులు కంది ప్రవీణ్, నర్సింహా రెడ్డి, ఆకుల పద్మ, చంద్రకళ, మమత శర్మ, బిల్లా సాయి, శ్యామ్ రెడ్డి, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికా సాధికారతే లక్ష్యం స్నేహా సమ్మర్ క్యాంప్‌కు శ్రీకారం

**కౌమార బాలికల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ**

**- అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యం - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచనలు**




**మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి(మే 5):** బాలికల సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని నిర్వహించే స్నేహా సమ్మర్ క్యాంప్ ద్వారా కౌమార బాలబాలికల సమస్యల పరిష్కారం, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, సంఘాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ, స్నేహా సమ్మర్ క్యాంప్ ద్వారా బడి మానేసిన పిల్లలను తిరిగి విద్యాబాట పట్టించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక సమస్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య మేళాల ద్వారా బాలికల ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా రక్తహీనతపై చైతన్యం పెంచాలని సూచించారు. పిల్లల వ్యక్తిగత శుభ్రత, సామూహిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించేలా గ్రామ భద్రతా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.బాలికలకు ఆర్థిక సాక్షరత కల్పించేందుకు బ్యాంకు ఖాతాలు, పొదుపు అలవాట్లపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. క్రీడలు, యోగా, పాటలు, నృత్యం వంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రతిభను వెలికితీయాలని, విద్య ప్రాముఖ్యతతో పాటు భవిష్యత్ కెరీర్ మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ భద్రత, వ్యక్తిగత సమాచారం రహస్యంగా ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. సైక్లింగ్, ద్విచక్ర వాహన శిక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.అలాగే తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతా కార్యక్రమాలు, పిల్లల గ్రామ సభలు నిర్వహించడం, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, బాల్య వివాహాల వ్యతిరేక తీర్మానాలు చేయడం వంటి చర్యలు అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ సాంబశివరావు, జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, డీఈఓ విజయకుమారి, డీఎం అండ్ హెచ్ఓ డా. సీ.ఉమాగౌరి,జిల్లా సమైక్య అధ్యక్షురాలు అజయ్ లక్ష్మి, డీడబ్ల్యూఓ సిబ్బంది, మండల విద్యాధికారులు, డీపీఎంలు ఆనంద్, వినత, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.


# సూరారం దర్గా ఉర్సులో ఆధ్యాత్మిక సందడి

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**ఖాజా బందే నవాజ్ దర్గా 36వ ఉర్సులో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు**

**ప్రత్యేక ప్రార్థనలు... భక్తి పరవశంలో ముగిసిన వేడుకలు**


**తెలంగాణ--కర్ణాటక నుంచి వేలాది మంది భక్తుల రద్దీ**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే,ప్రతినిధి, మే 5.** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలో ఉన్న హజ్రత్ ఖాజా బందే నవాజ్ దర్గా వద్ద నిర్వహించిన 36వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులు భారీగా పాల్గొని దర్గా ప్రాంగణాన్ని కిటకిటలాడించారు.ఈ ఉత్సవాల్లో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని దర్గా సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజల సంక్షేమం, శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థనలు నిర్వహించారు.ఉర్సు సందర్భంగా ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఖవ్వాలి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తి గీతాలు, సూఫీ సంప్రదాయాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెలంగాణతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, సూరారం గ్రామ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అబద్ధాలపై హెచ్.ఆర్. మోహన్ ఘాటు హెచ్చరిక

**సీఎంతో సమీక్ష పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు అంగీకరించం**



**ఉప్పల్, మే 5 (మీడియా టుడే ప్రతినిధి):** సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష సమావేశం ఉంటుందని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.పదేళ్ల పాలనలో ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు. మురికివాడలు, కాలనీల సమస్యలను కూడా పట్టించుకోలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ నేతల గాలి మాటలు నమ్మకుండా తమ సమస్యలను కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# గువ్వలగూడెంలో నేడు జరిగేప్రజాదర్బార్ నీ జయప్రదం చేయండి

**నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు**



**నేలకొండపల్లి మే 5 మీడియా టుడే**

నెలకొండపల్లి మండల పరిధిలోని గువ్వల గూడెం గ్రామంలో బుధవారం జరిగే ప్రజా దర్బార్ ను జయప్రదం చేయాలనినేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మధ్యాహ్నం 3 గంటలకు గువ్వలగూడెం క్లస్టర్ పరిధిలోని గువ్వలగూడెం, అనాసాగరం, సదాశివపురం, ముజ్జుగూడెం, నాచేపల్లి, ఆచార్లగూడెం, అరెగూడెం, కోనాయిగూడెం, అమ్మగూడెం, నేలకొండపల్లి గ్రామాలకు సంబంధించిన ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యం గా జరిగే ప్రజాదర్బార్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారని సీతారాములు చెప్పారు. ఆయా గ్రామాల ప్రజలు,నేలకొండపల్లి మండలకాంగ్రెస్పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు,వివిధ సంఘాల ఛైర్మన్ లు,డైరెక్టర్ లు,సర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన చెప్పారు.

# వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**రవి ధాన్యం కొనుగోలు వాటి రవాణా గోదాంల సామర్థ్యం**



**మీడియా టుడే మధిర:**

మధిర మార్కెటింగ్ పరిధిలోని మొక్కజొన్న రబి ధాన్యం కొనుగోలు వాటి రవాణా మరియు గోదాముల నిల్వ సామర్థ్యం గురించి వ్యవసాయ శాఖ వారితో మధిరలో మార్కెట్ యార్డులో మంగళవారం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు సమావేశం నిర్వహించి పలు సమస్యలపై చర్చించారు. ఎర్రుపాలెం మార్కెట్ యార్డులో బుధవారం నుండి గోదాములు దిగుమతి చేసేందుకు గ్రామాల వారిగా లిస్ట్ తయారుచేసి సొసైటీల సీఈఓ లతో కోఆర్డినేషన్ చేసుకుని ఎటువంటి అవకతవకలకు,అపోహలకు తావు లేకుండా సీరియల్ ప్రకారం మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేయించి గోడౌన్లో దిగుమతులు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశాలతో రబి ధాన్యం కొనుగోలు,వాటి రవాణ మరియు గోదాముల నిల్వల సామర్థ్యం గురించి ఆయా శాఖల అధికారులతో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మరియు మండలాల వ్యవసాయ శాఖ ఏవో ఏఈవోలు మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అవులూరి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మెదక్‌లో జూదంపై పోలీసుల ఉక్కుపాదం

### ఐదుగురు అరెస్ట్ రూ.37,335 స్వాధీనం

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 5**



మెదక్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బొమ్మా బొరుసు జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.37,335 నగదు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారు ధర్మకర్ వెంకట్, హుస్సేన్, శేఖర్, రంగారాం, రాజు అని చెప్పారు. ఈ ఘటనపై మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూద కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు.

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే5:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసిశుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు హర్షధ్వానాలతో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం సందడిగా మారింది.అనంతరం గండ్ర యువసేన నియోజకవర్గ అధ్యక్షులు కరాటే శీను ఆధ్వర్యంలో జిల్లా స్థాయి డాన్స్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమప్రతిభనుప్రదర్శించారు .పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికిబహుమతులు అందజేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయ స్వామి మాలధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, వారు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఎర్రవల్లి ఫంక్షన్ హాల్ లో రైతు వారోత్సవాలు

**మర్కుక్ మే 5 (మీడియా టుడే)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఎర్రవల్లి ఫంక్షన్ హాల్ లో రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉద్యాన పంటలకు సాగు ఆయిల్పామ్ విస్తీర్ణం మరియు పెంపుదల ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కలిగించారు. రైతులు ఎప్పుడూ ఒకే పంట కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించారని కోరారు ఒకే రకమైన పంట వేయడం వలన దిగుబడి తగ్గుతుంది అనేక రకాల చీడపీడలు వచ్చే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ప్రత్యామ్నాయ పంటల వలన రైతులకు తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు వచ్చే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ తోటల వలన ఎక్కువ లాభాలు ఉన్నాయని ఎక్కువ కాలం పంట దిగుబడి వస్తుందని దీనికి సెంట్రల్ గవర్నమెంట్ మరియురాష్ట్ర గవర్నమెంట్ సబ్సిడీ కూడా అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ జెడి రామలక్ష్మి , అగ్రికల్చర్ డెవలప్మెంట్ అధికారి అనిల్ హెచ్ ఓ సౌమ్య మరియు ఏఈవోలు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మంబాపూర్‌లో ముదిరాజ్ మత్స్యశాఖ నూతన కమిటీ ఎన్నిక

**ఘనంగా ప్రొసీడింగ్స్ పంపిణీ**

**జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ చేతుల మీదుగా నూతన కమిటీకి బాధ్యతలు**

**మత్స్యశాఖ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని సభ్యుల హామీ**

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి, మే 5.**



సంగారెడ్డి జిల్లా మంబాపూర్ గ్రామంలో ముదిరాజ్ మత్స్యశాఖ నూతన కమిటీ ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. గ్రామంలోని మత్స్యకారుల సమక్షంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన సభ్యులకు జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ ప్రొసీడింగ్స్ కాపీలు అందజేసి బాధ్యతలు చేపట్టించారు. ఈ సందర్భంగా కొత్త కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా మద్దూరి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా రొయ్యపల్లి ప్రశాంత్, కార్యదర్శిగా యాట రమేష్ ఎన్నికయ్యారు. మత్స్యశాఖ సలహాదారుడిగా మద్దూరి సత్యనారాయణ బాధ్యతలు చేపట్టగా, డైరెక్టర్లుగా మద్దూరి శ్రీనివాస్, మద్దూరి సాయిరాం, యాట రాము, తలారి పవన్, ఇస్తారి ఆంజనేయులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, చెరువుల అభివృద్ధి, వృత్తి ప్రగతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర నేతలకు ఘన సన్మానం హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కమిటీ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**



ఇటివల టీడీపీ తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు గా ఎన్నికైన అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు ని ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మరియు జిల్లా కమిటీ సభ్యులు తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ భవన్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు, అనంతరం రామనాథం మాట్లాడుతూ పార్టీకి వీర అభిమానిగా బాబు ఆదేశాల మేరకు పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ జిల్లా నేతలకు దిశ నిర్దేశించి పార్టీకి లోబడి నమ్మకంతో పని చేసినందుకు చంద్రబాబు అభినందించి మరల మరోసారి అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు కు పదవులు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, కాసా కృష్ణ మోహన్, చెరుకూరి చలపతి, సామ భూపాల్ రెడ్డి, దుర్గా ప్రసాద్, గడిపుడి వెంకటేశ్వరరావు, నల్లమోతు సత్యనారాయణ, అశ్విని కుమార్, తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**ధాన్యం, పంట ఉత్పత్తుల కొనుగోలు వేగంగా చేయాలి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేసే అధికారులను అభినందిస్తాం**

**ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం - అన్ని పాఠశాలల్లో మరమ్మత్తులు జూన్ 15 వ తేదీలోగా పూర్తి చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతిభ చూపిన జిల్లా అధికారులకు అభినందనలు**

**డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**గంభీరావుపేట లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం**

**నూతన సబ్ స్టేషన్ల కు భూమి పూజ - హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్**

**వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 05**

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రానికి డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత ఘ వస్త్ర పరిశ్రమ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ ఘ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు ఘ వాణిజ్యం శాసన వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం మంగళవారం హాజరు కాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్ప గుచ్ఛం అందించి.. స్వాగతం పలికారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గాలలో వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు కీలక నిర్ణయం తీసుకుంటూ, మొత్తం రూ. 30.05 కోట్ల అంచనా వ్యయంతో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక , ఇంధన శాఖ మంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా 10 నూతన 33/11ఖ౨ విద్యుత్ ఉపకేంద్రముల శంకుస్థాపన, ఒక ఉపకేంద్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా సుమారు 25,785 మంది వినియోగదారులు ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. 99రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి ఒక్కో శాఖ ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఆదేశించారు. లారీల కొరతను సాకుగా చూపి ధాన్యం రవాణాను ఆపవద్దని, అవసరమైతే గ్రామాల్లో అందుబాటులో ఉండే ట్రాక్టర్లను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని సూచించారు. నిబంధనల కంటే రైతుల సంక్షేమమే ముఖ్యమని, దీనిపై తక్షణమే నివేదిక రూపొందించి పంపాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పంట ఉత్పత్తుల కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు.జూన్ 15 కల్లా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో మైనర్ రిపేర్లు, తాగునీరు, రన్నింగ్ వాటర్ సౌకర్యాలు పూర్తి కావాలని గడువు విధించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిధుల కొరత లేదని, పెండింగ్‌లో ఉన్న డైట్ ఛార్జీలను ఇప్పటికే క్రమబద్ధీకరించామని, ఇకపై ప్రతి నెలా బిల్లులు చెల్లిస్తామన్నారు.అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం ఇస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా అధికారులు నిత్యం సందర్శించాలని, అక్కడ భోజనం నాణ్యత చూడాలని సూచించారు.

**సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ప్రత్యేక దృష్టి**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ప్రత్యేక దృష్టి పెట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. సిరిసిల్ల నేతన్నల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారంలోకి రాగానే రూ. 300 కోట్ల బకాయిలను విడుదల చేశామని గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు రూ. 2 వరకు తగ్గించేలా ఎన్‌పీడీసీఎల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి వారం బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ముందు ఉన్న సందర్భంగా జిల్లా అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. రాష్ట్రంలో మొత్తం కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, కోటి ఆరు లక్షల మందికి మందికి రేషన్ కార్డులు ఇచ్చామని, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.

ఎన్ని సబ్ స్టేషన్లు కావాలన్న ఇస్తామని, ఎక్కడా లో ఓల్టేజ్ సమస్య రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్న అధికారులను అభినందిస్తామని తెలిపారు. ఉద్యోగుల అందరికీ ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 వేల కోట్లతో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, ఇతర బకాయిలు చెల్లిస్తున్నామని తెలిపారు. జిల్లా యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చూడాలని ఆదేశించారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేసే అధికారులకు తప్పని సరిగా గుర్తించి ప్రభుత్వం అవార్డులు, రివార్డులు ఇస్తుందన్నారు. పని చేయని అధికారుల గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు.

**జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచాలి**

తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాను అన్ని రంగాల్లో ముందు స్థానంలో ఉంచాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు.ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని నియమించాలని తెలిపారు. కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బంది రావద్దని స్పష్టం చేశారు.

**పూర్తి స్థాయిలో పరిష్కరించాలి..**

మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కిందప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. చేనేత, వస్త్ర పరిశ్రమ కార్మికుల ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. వస్త్ర పరిశ్రమ కు పూర్తి మద్దతుగా ఉండాలని స్పష్టం చేశారు. భూ భారతి, సాదాబైనామా రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కడా సమస్య ఉండవద్దని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని, అందరి సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, బీడీ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేస్తామని, మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు. కొనుగోలు సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని వెల్లడించారు.కార్యక్రమంలో ఎన్ పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

### జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 5**

కంట్రోల్ రూమ్ నంబర్: 9281103685రబీ మార్కెటింగ్ సీజన్ 2025-26లో ఎంఎస్పీ (Minimum Support Price) కింద ధాన్యం కొనుగోలు కార్యక్రమాలను సమర్థవంతంగా పర్యవేక్షించుటకు మెదక్ జిల్లా సివిల్ సప్లైస్ కార్యాలయంలో జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందని. ఇట్టి కంట్రోల్ రూమ్ నంబర్: 9281103685. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేసి రైతుల మరియు పి పి సి సెంటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించబడతాయని జిల్లా పౌరసరపాల అధికారి నిత్యానంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలు (ౠజం) వద్ద ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే విధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడినవని రైతులు తమ ఖీూు ప్రమాణాలకు అనుగుణమైన ధాన్యాన్ని సమీప ౠజలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరను పొందవచ్చు అన్నారు.అలాగే రైతులు దళారులకు నేరుగా ధాన్యం అమ్మి మోసపోకుండా, తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలైన ౠజలలోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని ధాన్యం కొనుగోలు, రవాణా, చెల్లింపులు లేదా ఇతర సంబంధిత అంశాలపై ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే, రైతులు మరియు పి పి సి సెంటర్ల నిర్వాహకులు కంట్రోల్ రూమ్ నంబర్ను సంప్రదించాలన్నారు.మెదక్ జిల్లా లో ఇప్పటి వరకు 10,112మంది రైతుల నుండి 48,140 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేసి, రైతుల ఖాతాలలో 30.70 కోట్ల రూపాయలను నేరుగా రైతుల అకౌంట్ నందు జమ చేయటం జరిగింది. మిగిలిన ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసి మిగితా రైతుల ఖాతాలలో ధాన్యం చెల్లింపు పూర్తి చేయటానికి కేంద్రాల ఇంచార్జీలకు తగు ఆదేశాలను జారీ చేయటం జరిగింది అని తెలిపారు.

## గొర్రె తొంటి లో పగిలిన బంతి గిన్నె ఎముక

### దక్షిణ తెలంగాణ లోనే కోదాడలో తొలిసారిగా అరుదైన శస్త్ర చికిత్స

**కోదాడ, మే 05 (మీడియా టుడే)-:**




చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గొర్రెల మందలో, ఒక పిల్ల తల్లి గొర్రెను పొట్టేలు పొడవడం తో తొంటిలోపల బంతిగిన్నె జాయింట్ పగిలిపోయింది. స్థానిక పశువైద్యుడి సలహా మేరకు మెరుగైన వైద్యంకోసం గొర్రెను కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు. గొర్రెను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, ఎక్స్ రే సదుపాయం లేకపోవడం తో శస్త్ర చికిత్స చేసి బంతి గిన్నె పగిలిన జాయింట్ తెరిచి అతికించడానికి ప్రయత్నించగా తొంటి ఎముక పగిలిన బంతి గిన్నెలో ఇమడలేదు. వెంటనే ప్రముఖ స్థానిక పౌర ఆర్థోపెడిక్ సర్జన్ డా చంద్రమోహన్ గారిని సహాయం నిమిత్తం ఆహ్వానించగా వెంటనే హాజరైన డా చంద్రమోహన్ శస్త్ర చికిత్సలో పాల్గొన్నారు. డా చంద్రమోహన్ సూచన మేరకు బంతి గిన్నెతో స్థాన భ్రంశం చెందిన తొంటి ఎముక కు రాడ్లు వేసి విరిగిన జాయింట్ అతికించి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. పశువైద్యంలో దక్షిణ తెలంగాణలోనే తొలిసారిగా నిర్వహించిన బంతి గిన్నె ఎముక శస్త్ర చికిత్స విజయవంతంగా చేయడానికి విలువైన సమయం వెచ్చించి సర్జరీలో పాల్గొన్న ఆర్థోపెడిక్ సర్జన్ డా చంద్రమోహన్ ని పలువురు అభినందించగా అసిస్టెంట్ డైరెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు ఆపరేషన్ అనంతరం గొర్రె చక్కగా లేచి నిల్చోవడం చూపరులకు సాంబ్రమాత్శ్యార్యాలకు గురిచేసింది శస్త్ర చికిత్సలో కాపుగల్ పశువైద్యాధికారి డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది రాజు, చంద్రకళ పాల్గొన్నారు

## భోగి గ్రామంలో విషాదం

### బావిలో పడి ముగ్గురు మృతి

**నారాయణఖేడ్, మే 5:**





కంగ్టి మండలంలోని బోర్గి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బట్టలు ఉతకడానికి వెళ్లిన ముగ్గురు మహిళలు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మృతులు తల్లి సావిత్రి బాయి, ఆమె కూతురు నికిత (13), మరియు ముత్తురాలి బావ కూతురు నందిని (12)గా గుర్తించారు. బట్టలు ఉతుకుతున్న సమయంలో కాలు జారి ఒకరు బావిలో పడగా, వారిని రక్షించేందుకు ప్రయత్నించిన మిగతా ఇద్దరూ కూడా బావిలో పడిపోయినట్లు సమాచారం సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను బయటకు తీశారు. ఈ ఘటనతో బోర్గి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# గంభీరావుపేటకు డిప్యూటీ సీఎం, మంత్రుల రాక

## ఘన స్వాగతం పలికి సిరిసిల్ల జిల్లా కలెక్టర్ , ఎస్పీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 05**



సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రానికి హెలికాప్టర్ విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమం, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభృతులకు హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మహేష్ బి. గితే పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.అలాగే వారికి స్వాగతం పలికిన వారిలో విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులు ఉన్నారు.

# నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**మీడియా టుడే గరిడేపల్లి మే5:**



బిజెపి గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు మండల కార్యవర్గ సమావేశం రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల కార్యవర్గ సమావేశం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు నాడు హైదరాబాదులోని పరెడ్ గ్రౌండ్స్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి బహిరంగ సభ నిర్వహించబడుతున్నది కావున గరిడేపల్లి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది అదేవిధంగా తెలంగాణ గడ్డమీద బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా నాయకులు చిత్తలూరు సోమయ్య గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింగ్ అంజయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కామ్పాటి రాజు మండల ఉపాధ్యక్షులు కుక్కడప్పు లక్ష్మయ్య గౌడ్ నర్సింగ్ నాగ సైదులు పగిడి రాధాకృష్ణ బొమ్మ బాలకృష్ణ కి తా రమేష్ గుగులోతు రాజు నాయక్ మాలోతు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విజయ గణపతి ఆలయంలో ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు

## - వార్షికోత్సవాల్లో పాల్గొన్న రాచకొండ శివ కుమార్



**ఉప్పల్, మే 5 (మీడియా టుడే ప్రతినిధి):** సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని రాఘవేంద్ర నగర్ కాలనీలోని శ్రీ విజయ గణపతి దేవాలయంలో నిర్వహించిన 25వ వార్షికోత్సవ మహోత్సవాల్లో బీజేపీ యువ నాయకుడు రాచకొండ శివ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను కాపాడుతూ సంప్రదాయాలను కొనసాగించే ఇలాంటి కార్యక్రమాలు సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని ఆయన తెలిపారు. శ్రీ వినాయకుని కృపతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, సత్యరాజ్ గౌడ్, పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్, అజయ్ గుప్తా, కార్తీక్ రెడ్డి, పవన్ సాయి తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు వారంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

## గుమ్మడిదలలో ఉద్యాన శాఖ ప్రత్యేక కార్యక్రమం

### నూతన ఉద్యాన పంటల పథకాల వివరణ -- కూరగాయల సాగుకు ప్రోత్సాహం

### డ్రిప్ సబ్సిడీలపై అవగాహన... ప్రత్యక్ష ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి

### అధికారులు, ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తల సమక్షంలో రైతులకు మార్గదర్శనం

**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి, మే 5.**




ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "రైతు వారం" కార్యక్రమంలో గుమ్మడిదల మండలంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నూతన ఉద్యాన పంటల పథకాల గురించి వివరించి, ముఖ్యంగా కూరగాయల సాగును ప్రోత్సహించే చర్యలపై సూచనలు అందించారు. డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీలపై స్పష్టమైన సమాచారం ఇచ్చి, రైతులు తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి పొందే విధానాలను వివరించారు. అలాగే డ్రిప్ పద్ధతులు, ఆయిల్ పామ్ ఉత్పత్తులపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానంద్ రెడ్డి, తెల్లాపూర్ పాక్స్ చైర్మన్ బుచ్చిరెడ్డి, రాంరెడ్డిబావి సర్పంచ్ మహిపాల్ రెడ్డి, నల్లవెల్లి సర్పంచ్ కొరివి రాణి సురేష్, నాగిరెడ్డిగూడెం సర్పంచ్ జి. లావణ్య పాల్గొన్నారు.ఉద్యాన శాఖ అధికారి అనూష రెడ్డి, హెచ్ఈవో అశోక్, గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధి భరత్, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, ఏఈఓలు నికితా, అస్మిత, యూనివర్సిటీ శాస్త్రవేత్త డా. నిర్మలా, పటాన్‌చెరు డివిజన్ ఏడి మనోహర, అమీన్‌పూర్--ఆర్‌సీ పూరం ఏఓ ప్రసాద్, పటాన్‌చెరు ఏఓ శివకుమార్ తదితరులు పాల్గొని రైతులకు పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని నూతన పద్ధతులపై ఆసక్తి చూపించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### గుమ్మడిదలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### మెల్లకుంట నుంచి దోమడుగుకు ప్రత్యేక నీటి పైప్‌లైన్ ప్రారంభం

### తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం - మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

### ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి - చిన్నపాపని కుమార్ గౌడ్



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి, మే 5.**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకుని దోమడుగు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా ప్రత్యేక పైప్‌లైన్ పనులను ప్రారంభించారు.మెల్లకుంట నుంచి దోమడుగు గ్రామంలోని నీటి సంపు వరకు ఏర్పాటు చేస్తున్న ఈ ప్రత్యేక వాటర్ పైప్‌లైన్ ద్వారా గ్రామ ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించాలనే లక్ష్యంతో పనులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ స్వయంగా ప్రారంభించి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూప్రజా సమస్యల పరిష్కారమే తమ పాలనలో ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దోమడుగు గ్రామంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడం కోసం ఈ పైప్‌లైన్ కీలకంగా మారుతుందని అన్నారు.మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, అదే దిశగా పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, కమిషనర్ దశరథ్, వార్డు కౌన్సిలర్లు సోనీ రెడ్డి, విజయలక్ష్మి, పద్మ, రాజశేఖర్, చక్రపాణి, సంజీవ రెడ్డి, రమేష్, కో-ఆప్షన్ సభ్యులు భాస్కర్ రెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు

### ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

### రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**నిజామాబాదు, మే 05 (మీడియా టుడే ప్రతినిధి):**

స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సదస్సులో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి, ఉత్తర తెలంగాణ జిల్లాల అదనపు కలెక్టర్లు దిలీప్ కుమార్, అశ్విని తానాజీ వాకడే, రాజాగౌడ్, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, నిజామాబాద్ జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కమిషనర్ లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నగల వ్యాపారులు, బ్యాంకు అధికారులతో భద్రతపై అవగాహన సమావేశం


**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 5**




అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలినగల దుకాణాల్లో భద్రతా ప్రమాణాలు పెంచాలిమెదక్ అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ కరీంనగర్‌లో ఇటీవల జరిగిన జ్యువెలరీ షాపు దోపిడీ ఘటన నేపథ్యంలో మెదక్ జిల్లాలో అప్రమత్త చర్యలు చేపట్టినట్లు అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో తూప్రాన్ పట్టణంలోని మమత మినీ ఫంక్షన్ హాల్‌లో నగల దుకాణాల యజమానులు, గోల్డ్ వ్యాపారులు, పాన్ బ్రోకర్లు, బ్యాంకు అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నగల దుకాణాల్లో అత్యున్నత నాణ్యత గల సీసీటీవీ కెమెరాలు, ఆటోమేటిక్ అలారం సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మెటల్ డిటెక్టర్లు అమర్చడం ద్వారా భద్రత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.దుకాణాల్లో జరిగే లావాదేవీలకు సంబంధించి సరైన రికార్డులు నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఇటువంటి దోపిడీ ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేరాలనునివారించవచ్చని పేర్కొన్నారు. నగల దుకాణాల భద్రతపై పోలీసు అధికారులు తరచూ సమీక్ష నిర్వహించాలని, పగలు, రాత్రి వేళల్లో ప్రత్యేక గస్తీ నిర్వహిస్తూ నిఘాను పెంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, జాన్ రెడ్డి, రంగా కృష్ణ, తూప్రాన్ సబ్ డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# మృతురాలి పాపను చూసి కన్నీటి పర్యంతమైన భావోద్వేగానికి గురైన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి/ రేగొండ మీడియా టుడే మే 5**



జిల్లాలోని రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో గణపురం వాస్తవ్యులు బండారి రాజయ్య కుమార్తె చక్రవర్తి హాస్పిటల్స్ సీఈవో సూర్య ప్రకాష్ సోదరి ఇటీవల మృతి చెందగా మంగళవారం తిరుమలగిరి గ్రామంలోని వారి నివాసానికి పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు , చక్రవర్తి హాస్పిటల్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిన్న పాపను చూసి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భావోద్వేగానికి గురై బాధపడ్డారు. మృతురాలికి నివాళులు అర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ములుగు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వైద్యులు,చక్రవర్తి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. మృతురాలు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతక్క, గండ్ర సత్యనారాయణ రావు, డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయ గణపతి వార్షికోత్సవాల్లో పరమేశ్వర్ రెడ్డి

## - రాఘవేంద్ర కాలనీలో ప్రత్యేక పూజలు, ఘన సన్మానం




**ఉప్పల్, మే 5 (మీడియా టుడే ప్రతినిధి):** బీరప్పగడ్డ డివిజన్ రాఘవేంద్ర కాలనీలోని శ్రీ విజయ గణపతి దేవాలయంలో నిర్వహించిన 25వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన పరమేశ్వర్ రెడ్డికి దేవాలయ కమిటీ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు టీజీ గౌడ్, చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకిటి ఆగం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజేష్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, చైతన్య, అమర్, పల్లె రమేష్ గౌడ్, జగదీష్, జంగయ్య, శంకర్, సత్యం, సోను గౌడ్, ఎడ్ల అంజయ్య, పిట్టల సాయిలు, రాము గౌడ్, ఫహీమ్, వంశీ తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి




**యాచారం, మే5(మీడియా టుడే)** రాష్ట్రంలో ప్రజాపాలనతో పాటు రైతు ప్రభుత్వం కొనసాగుతుందని రైతుల సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి అన్నారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవం కార్యక్రమంలో భాగంగా యాచారం పిఎసిఎస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వ హాయంలో రైతులను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వ్యవసాయంలో సేంద్రియ పద్ధతిలో పంటలు పండించిన రైతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సెక్రెటరీ గోపాల్, ఆర్డిఓ అనంతరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సరోజినీ దేవి,శాస్త్రవేత్తలు నిఖిల్, శ్రీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు, డాక్టర్ ప్రవళిక, డీఏవో ఉషారాణి, డి హెచ్ ఎస్ ఓ కే సురేష్, డి ఎఫ్ ఓ పూర్ణిమ, ఏ డి ఏ సుజాత, ఏ డి హెచ్ ఆర్ ఐ, ఎంపీడీవోలు రాధారాణి, విజయలక్ష్మి,తాసిల్దార్ అయ్యప్ప, వ్యవసాయ అధికారి రవినాథ్ ,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దుతాం: ప్రొఫెసర్ అర్జున్ రావు



**భద్రాచలం, మే5(మీడియా టుడే):** భద్రాచలం,ఐటిడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియాన్ని మరింత అభివృద్ధి చేసి పర్యాటకులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని తెలంగాణ హెరిటేజ్ శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జున్ రావు తెలిపారు.మంగళవారం మ్యూజియాన్ని సందర్శించిన ఆయన, గిరిజన కళాఖండాలు, ఆదివాసి పెయింటింగ్‌లు, పాతకాలపు పనిముట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మ్యూజియాన్ని అభివృద్ధి చేసి చూపరులకు కనువిందుగా మార్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఐటిడీఏ పీఓ బి. రాహుల్‌తో చర్చించినట్లు తెలిపారు.పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఆర్కియాలజికల్ ఎక్స్‌ప్లోరేషన్స్ నిర్వహణ, వారసత్వ సంపద పరిరక్షణపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో నివేదికలు రూపొందించి మ్యూజియం అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు (మ్యూజియం) పగడం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## రాజరాజేశ్వర నగర్‌లో కార్యక్రమాలు



**ఉప్పల్, మే 5 (మీడియా టుడే ప్రతినిధి ):** చిలుకనగర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వర నగర్ కాలనీలోని శ్రీ విజయ గణపతి--శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 25వ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ముదిరాజ్, గుడి మధుసూదన్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, మహంకాళి నర్సింహా, కొండల్ రెడ్డి సత్యగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు

# పీవీ కాలనీలో నివాసయోగ్యం కాని క్వార్టర్లపై సింగరేణి చర్యలు

### ఖాళీ క్వార్టర్ల కూల్చివేత...

### అక్రమ నివాసితులకు రెండు రోజుల గడువు.



**మణుగూరు, మే 5 (మీడియా టుడే)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఏరియాలోని పీవీ కాలనీలో నివాసయోగ్యం లేని సింగరేణి క్వార్టర్లపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. హౌస్ అలాట్మెంట్ కమిటీ సభ్యులు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు కలిసి మంగళవారం కాలనీలో పర్యటించారు.పర్యటనలో నివాసయోగ్యం కాని క్వార్టర్లను గుర్తించిన అధికారులు, ఖాళీగా ఉన్న 10 క్వార్టర్లను తక్షణమే కూల్చివేశారు. అలాగే ఇతర దెబ్బతిన్న క్వార్టర్లలో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి, రెండు రోజుల్లోగా ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు.అక్రమంగా నివసిస్తున్న క్వార్టర్లకు విద్యుత్, నీటి సరఫరాను కూడా నిలిపివేశారు. గడువు ముగిసిన అనంతరం ఆ క్వార్టర్లను పూర్తిగా కూల్చివేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.అక్రమ నివాసాన్ని సహించం... వెంటనే ఖాళీ చేయాలి అని డిజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఎస్ఓటు జీఎం బి. శ్రీనివాస చారి, డీజీఎం (సివిల్) జి. శివప్రసాద్, ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్, సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ కల్లెపు స్వప్న, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.పీవీ కాలనీలో భద్రతా దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నామని... ప్రమాదకర క్వార్టర్లను పూర్తిగా తొలగిస్తామని అధికారులు తెలిపారు..

# ఇంటర్, పదో తరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక క్యాంపులు

## - 100% ఉత్తీర్ణత లక్ష్యం- సప్లమెంటరీ పరీక్షల దృష్ట్యా ప్రత్యేక తరగతులు

### విద్యాశాఖపై సమీక్ష - కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు మే 05(మీడియా టుడే):** జిల్లాలో ఇంటర్మీడియట్, పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక సప్లమెంటరీ క్యాంపులు నిర్వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో విద్యాశాఖ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు.మండలాల వారీగా ఫెయిల్ అయిన విద్యార్థుల వివరాలను సేకరించి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భద్రాచలం, పాల్వంచ, చంద్రుగొండ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సప్లమెంటరీ క్యాంపుల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, ఒక్క విద్యార్థి కూడా మిస్ కాకుండా చూడాలని ఆదేశించారు.మే 13 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాస లోపాలను గుర్తించి లక్ష్యబద్ధంగా బోధన చేపట్టి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంపులు నిర్వహించి, మండలాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి హాజరు, అభ్యాస పురోగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు.పాఠశాలల మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుదీకరణ వంటి సదుపాయాలు 100 శాతం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

# భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం



**గజ్వేల్ ఏప్రిల్ 5 (మీడియా టుడే)** గజ్వేల్ లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గం విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం విశ్వ గురువుగా ఎదగాలంటే నరేంద్ర మోడీ లాంటి నాయకుడు భారతదేశానికి అవసరం ప్రపంచ దేశాలు భారతదేశాన్ని చూసి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయి అలాంటి నాయకుడు మనకు ఉన్నందుకు మనం చాలా అదృష్టవంతులం అలాంటి నాయకుడు మే 10 వ తారీకు మన రాష్ట్రానికి విచ్చేస్తున్నారూ .వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు తెలంగాణ రాష్ట్రానికి ప్రధానమంత్రి8000 కోట్ల రూపాయలు ఇవ్వనున్నారు. కాబట్టి పెద్ద సంఖ్యలో ప్రధాన మంత్రి మోదీ కి గ్రాండ్ వెల్కమ్ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు, నలగామ శ్రీనివాస్, గడి పల్లి భాస్కర్ ,నాలుగో వార్డ్ కౌన్సిలర్ రొట్టెలశ్రీనివాస్ ముదిరాజ్ మండల అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి ,మనోహర్ యాదవ్ లక్ష్మణ్ గౌడ్ ,సంపత్ రెడ్డి వివిధ మండలాల ప్రధాన కార్యదర్శులు ఉంటా సత్యం ముదిరాజ్ పాల మహేందర్ బోయిని కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసమస్యలకంటేరాజకీయ ఆధిపత్యానికేప్రాధాన్యతనిస్తున్న మంత్రి పొంగులేటి

### ప్రజాపాలనలోరాజకీయవివక్షతగదు

### నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి



**నేలకొండపల్లి మే 5 మీడియా టుడే** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజాసమస్యలకంటే రాజకీయ ఆధిపత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారని నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఆరోపించారు.పది వేల జనాభా ఉన్న మండల కేంద్రంలో ప్రజా దర్బార్ నిర్వహించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న గ్రామాల్లో ప్రజాదర్బార్'నిర్వహించడం వెనుక ఆంతర్యంమేమిటని ఆమె ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆమె కోరారు.ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్నప్రజా పాలన ప్రజా దర్బార్' కార్యక్రమం క్షేత్రస్థాయిలో రాజకీయ వివక్షకు వేదికగామారుతోందనివెంకటలక్ష్మి ఆరోపించారు.మండలంలో అన్ని గ్రామాలకు రవాణాపరంగా, భౌగోళికంగా కేంద్రబిందువుగా ఉన్ననేలకొండపల్లి పట్టణంలోప్రజా దర్బార్ నిర్వహించకపోవడం శోచనీయమనిఅన్నారు.అత్యధిక జనాభా ఉన్నగ్రామాన్నివిస్మరించి, కేవలం చిన్న గ్రామమైన గువ్వలగూడెంలో కార్యక్రమం నిర్వహించడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నా. నేలకొండపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాల్లో ప్రజా దర్బార్‌లు నిర్వహించకుండా ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆమె ఆరోపించారు.ప్రజల సమస్యల కంటే రాజకీయ ఆధిపత్యానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు.నేలకొండపల్లిలో కార్యక్రమం నిర్వహిస్తే అన్ని వర్గాల ప్రజలకు, వృద్ధులకు, వికలాంగులకు అందుబాటులో ఉంటుందని ఆమె చెప్పారు, ప్రజాదర్బార్.కార్యక్రమాన్ని దూర ప్రాంతంలోనిర్వహించడంవల్ల సామాన్యులుఇబ్బందిపడుతున్నారని ఆమె చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని కోరారు.

# ఘనంగా డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

### వైద్య సేవలకే అంకితమైన డాక్టర్ తరుణ్ రెడ్డి"

### జన్మదిన వేడుకలలోమంత్రి సీతక్క,ఎమ్మెల్యే గండ్ర"



**భూపాలపల్లి మీడియా టుడే** మే5 : చక్రవర్తి హాస్పిటల్ అధినేత డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా పంచాయతీరాజ్ మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జెసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య రంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ చక్రవర్తి హాస్పిటల్ ద్వారా నాణ్యమైన వైద్యం అందిస్తున్న డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి సేవలు మరింత విస్తరించాలని సమాజానికి మరింత ఉపయోగపడాలని మనస్పూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డాక్టర్ తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులపై షార్ట్ ఫిల్మ్ పోటిల కు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు.

**ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా ప్రతినిధి ( మీడియా టుడే) మే5** జిల్లా కలెక్టర్: హరిత మే: 05 జిల్లాలో ఆసక్తి కలిగిన వారు మనవ హక్కుల పై షార్ట్ ఫిల్మ్ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను జూన్ 30 వరకు సమర్పించాలని కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ మనవ హక్కుల కమిషన్ ఆద్వర్యంలో 2026 సంవత్సరానికి షార్ట్ ఫిల్మ్ పోటిలకు దేశ పౌరుల నుండి ఆన్ లైన్ ద్వారా ఎంట్రిలను ఆహ్వానించిందని, కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన వారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ పోటీలకు వయస్సు తో సంబంధం లేదన్నారు. ఆసక్తి కలిగిన వారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోటిలలో వేజేతలకు ప్రథమ బహుమతి 2 లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష యాబై వేలు, తృతీయ బహుమతి లక్ష రూపాయలు, వుందని తెలిపారు. ఆసక్తి కలవారు జూన్ 30 లోపు తమ ఎంట్రిలను google drive ద్వారా hhrcshortfilm@gmail.com కి పంపించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి చే జారి.

# ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి

## జిల్లా కలెక్టర్ హరిత



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే)మే5** జిల్లాలోని ఆయిల్ ఫాం సాగు కోసం అర్హులైన రైతులు ముందుకు రావాలని ఆదిశగా అధికారులు రైతులకు అవగాహన పరచాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం రోజు సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన రైతు వారం పై ఆసిఫాబాద్ నియోజక వర్గ స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యు యం. డెవిడ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కాండే అనిల్, ఆసిఫాబాద్ జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు ఇరుకుల్ల మంగ, కుద్మేత విశ్వనాద్ , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నదిం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం సాగుకు అనుకూల మైన వాతావరణం ఉందన్నారు. సాగు నీరు సౌకర్యం కలిగిన రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలన్నారు.ప్రభుత్వం సబ్సిడీ కుడా అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫాం సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చాన్నారు. ఆయిల్ ఫాం సాగు ద్వారా రైతులు అధిక లాబాలను ఆర్జించవచ్చున్నారు. ఆయిల్ ఫాం పంటకు చీడ పురుగులు,పశువులు, కోతుల బెడద ఉండదన్నారు.సంప్రదాయ పంటలైన పత్తి, వరి కాకుండా ప్రత్యాన్మాయ పంటల సాగు పై ద్రుష్టి సారించాలన్నారు. కూరగాయల పంటలను సాగు చేసి అధిక లాభాలను అర్జించవచ్చున్నారు. ప్రస్తుతము ఇతర దేశాల నుండి వంట నూనెలను దిగుమతి చేసుకుంటున్నామని అదే ఆయిల్ ఫాం సాగు పెరిగితే ఇక్కడే వంట నునేలు చౌకగా దొరుకుతాయన్నారు. ప్రతి ఒక్క రైతు తమ కుటుంబానికి సరిపడే పంటలను కూరగాయలను పండించు కోవడం ద్వారా ఎలాంటి అనారోగ్య బారిన పడే అవకాసం ఉండదన్నారు. రైతులు అదిక సంఖ్యలో ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలన్నారు. అధికారులు సలహాలు, సూచనలను పరిగనలోనికి తీసుకోవాలన్నారు. అనంతరం ప్రత్యామ్నాయ పంటలను వేసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్న రైతులను శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమములో రైతులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాంబపూర్‌లో అసంపూర్తి డ్రైనేజీ పనులు

**నిర్లక్ష్యానికి జంతువు బలి - రూ.16 లక్షల పనులు మధ్యలోనే నిలిపివేత**

**అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన కరువు - స్థానిక నేతల అండతో కాంట్రాక్టర్ అజాగ్రత్త**

**ఇప్పటికైనా జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు స్పందించాలి -- గ్రామస్తుల విజ్ఞప్తి**



**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే ప్రతినిధి,మే 5.**

సంగారెడ్డి జిల్లా మాంబపూర్ గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్లక్ష్యం తీవ్ర ఆందోళనకు దారితీసింది. మూడు నెలల క్రితం సుమారు రూ.16 లక్షల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఈ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.పనులను మధ్యలోనే వదిలేయడంతో గుంతలు, తెరిచి ఉన్న డ్రైనేజీలు ప్రజలకు ముప్పుగా మారాయి. ఈ నిర్లక్ష్యమే తాజాగా ఒక జంతువు ప్రాణం కోల్పోవడానికి కారణమైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు. పనుల్లో నాణ్యత లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఆరోపిస్తున్నారు.స్థానిక నేతల అండదండలతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు మండిపడుతున్నారు. “ఈరోజు జంతువు ప్రాణం పోయింది... రేపు మనుషుల ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది?” అంటూ ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా స్థాయి పంచాయతీ రాజ్ అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని, పనులను వెంటనే పూర్తి చేయించి భద్రతా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# యోగాతో ఆత్మవిశ్వాసం సంపూర్ణ ఆరోగ్యం

**- ప్రముఖ యోగ శిక్షకురాలు తనశ్రీ**

**భైంసా మే 05 మీడియా టుడే**

యోగతోనే ఆత్మవిశ్వాసం సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ యోగా శిక్షకురాలు తనశ్రీ తెలిపారు. భైంసా పట్టణంలోని ఏపీ నగర్ కాలనీకు చెందిన తనశ్రీ యోగా శిక్షణలో ఉపాధ్యాయులుగా వైసీ 3 గ్రేడ్ వన్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. సందర్భంగా యోగ ప్రయోజనాలను వివరించారు. యోగ అనేది శరీరాన్ని, మనస్సును, ఆత్మను అనుసంధానించే ఒక అద్భుతమైన ప్రక్రియ అని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందన్నారు. యోగ వల్ల శారీరక ప్రయోజనాలు అధికంగా ఉన్నాయని అన్నారు. యోగాసనాలు వేయడం వల్ల శరీర, కండరాల దృఢత్వం పెరుగుతుందన్నారు. శరీరంలోని వివిధ భాగాలను ఉత్తేజితం చేయడం ద్వారా కండరాలు బలపడతాయని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి రక్తపోటు నియంత్రణలో ఉంటుందని పేర్కొన్నారు. ప్రాణాయామం, ఆసనాల ద్వారా శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లి, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ధ్యానం, శ్వాసక్రియల ద్వారా మానసిక ఒత్తిడి, ఆందోళన గణనీయంగా తగ్గుతాయన్నారు. యోగా వల్ల మనస్సు ప్రశాంతంగా మారి చేసే పనులపై ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని సూచించారు. నిద్రలేమితో బాధపడేవారికి యోగా ఒక అద్భుతమైన పరిష్కారమని ఇది ప్రశాంతమైన నిద్రకు తోడ్పడు తుంది. సూర్య నమస్కారాలు వంటి ప్రక్రియలు శరీరంలోని అదనపు కొవ్వును కరిగించి, బరువును అదుపులో ఉంచుతాయి అన్నారు. ప్రాణాయామం ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి, శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. క్రమశిక్షణతో కూడిన యోగా అభ్యాసం వల్ల వ్యక్తిలో సానుకూల దృక్పథం ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో యోగ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని ప్రతి ఒక్కరూ యోగ పట్ల ఆసక్తికరచాలని తెలియజేశారు. శిక్షణను పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. యువతులు, మహిళలకు యోగకు సంబంధించిన ప్రాథమిక జ్ఞానాన్ని అందించి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడకుండా సలహాలు సూచనలు ఇస్తానన్నారు.



# రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 5, 2026:**

కొను గోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మిట్టపల్లిలో గల శ్రీరామ రైస్ మిల్, శివరామకృష్ణ రైస్ మిల్, గుల్లకోటలో గల శ్రీరామచంద్ర రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి సందర్శించి రైస్ మిల్లుల నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జన్నారం మండలంలోని పొన్కల్, రెండ్లగూడ, మొర్రిగూడ, దండేపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్య ము కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు నిబంధనల ప్రకారం తాలు, తప్ప, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎఫ్ ఏ క్యూ నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతి సౌకర్యాలు త్రాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచిన ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, హస్క్ రిమూవర్స్, ఇతర సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జన్నారంలో గల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ గోదామును పరిశీలించి మండల కేంద్రంలో గల రాఘవేంద్ర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - జలమండలి అధికారులతో సమీక్ష**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 5 :**

ప్రస్తుత వేసవి కాలంలో కాలనీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షించాలని జలమండలి అధికారులకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో అమీన్ పూర్ సర్కిల్, పటాన్ చెరు సర్కిల్ జలమండలి అధికారులతో తాగునీటి పంపిణీ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆటంకాలు లేకుండా తాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. సరిపడ నీరు అందించలేని పక్షంలో.. నూతన బోర్లు వేయడంతో పాటు.. ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం మంచినీటి సరఫరా అందించేందుకు పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఈ అంశంపై జలమండలి అండి అశోక్ రెడ్డితో సైతం చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సరఫరా తీరుపై సమీక్షించాలని కోరారు. మంచినీటి పంపిణీ పై ప్రజల నుండి ఫిర్యాదులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. పాడైన బోర్లు, పైపులైన్‌ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అధికారులు స్పందిస్తూ..ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు త్రవ్వడం, నిల్వ ట్యాంకుల శుభ్రపరిచే పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జలమండలి డీజీఎం లు శివకుమార్, శ్రీనివాసరావు, మేనేజర్లు ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్ కోఆప్షన్‌లో ముంతాజ్ విజయం

**- కాంగ్రెస్ నాయకత్వానికి ధన్యవాదాలు**

నారాయణఖేడ్, మే 5:

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో సోమవారం జరిగిన కోఆప్షన్ ఎన్నికల్లో ముంతాజ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కర్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ముంతాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, తనపై విశ్వాసం ఉంచిన ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం కు పటిష్ట బద్రత

**జిల్లా కలెక్టర్ హరిత**



**కొముురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(మీడియా టుడే) మే 5**

జిల్లా కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బద్రపరిచిన గోదాం కు పటిష్ట బద్రత కల్పించడము జరుగుతుందని కలెక్టర్ హరిత అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బద్రపరిచిన గోదాం ను నెలవారి తనిఖిలో భాగంగా సందర్శించి సి సి కెమెరాల పని తీరు, గేటుకు వేసిన సిలును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదాం వద్ద పటిష్ట బద్రత కల్పించడం జరుగుతుందని 24 గంటల పాటు సి సి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎన్ని విభాగం సుపరిండేంట్ జమిల్, నాయబ్ తహసిల్దార్ శ్యాంలాల్, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమయ పాలన పాటించాలి

**జిల్లా కలెక్టర్ హరిత**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే) మే 5**



ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని జిల్లా భూ కొలతల అధికారి కార్యాలయం, జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టరును పరిశీలించి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సమయ పాలన పాటించని సిబ్బంది పై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు తడితరులు పాల్గొన్నారు.

# అంగారక సంకష్టహర చతుర్దశి పురస్కరించుకొని శ్రీ సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు



**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 5 :**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో అంగారక సంకష్టహర చతుర్దశి, మంగళవారం సందర్భంగా సిద్ది గణపతికి ఉదయం విశేష పంచామృత అభిషేకం విశేష పూజలు సింధూర వరణంతో దర్శనమిస్తున్న వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అధికారులు నాయకులు పుర ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి భక్తులతో కిటకిటలాడిన సిద్ధి గణపతి దేవస్థానం ఉదయం నుండే సుమారు 30 నుంచి 50 వేల వరకు భక్తులు శ్రీ సిద్ధిగణపతిని దర్శించుకున్నారు. అలాగే అన్నదానంలో పాల్గొని గణపతి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి చైతన్య విద్యా కుసుమాలకు గౌరవ సన్మానం




నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండలంలోని శ్రీ సాయి చైతన్య స్కూల్ స్టూడెంట్ సిటీ వాళ్ళ టెన్త్ క్లాస్ రిజల్ట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన స్టూడెంట్స్ ను, మెదక్ జిల్లా టాపర్ గా నిలిచిన ప్రణతిని స్కూల్ మేనేజ్మెంట్, శంకరంపేట మాజీ ఎంపీపీ, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ లు మంగళవారం స్కూల్ క్యాంపస్ లో ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి చైతన్య స్కూల్లో చదువుకున్న స్టూడెంట్స్ ఇప్పటికే అనేక రంగాల్లో ఉన్నత స్థానంలో ఉన్నారని, గత 15 సంవత్సరాల నుండి శంకరంపేటలో చక్కటి విద్యాబోధన అందిస్తూ పిల్లల్ని అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దుతున్న మేనేజ్మెంట్ కు పేరెంట్స్,శంకరంపేట ప్రజల సహకారం అద్భుతంగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగాధర్ గౌడ్,భూమేశ్వర్ గౌడ్, స్కూల్ స్టాఫ్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డికి ఘనా సన్మానం




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 05**

ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డిని మంగళవారం డాక్టర్ రామారావు రాథోడ్ వెటర్నరీ మరియు అనిమల్ హస్బెండరీ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చైర్మన్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దూదిరామ్ రాథోడ్, రవికుమార్ సీనియర్ అసిస్టెంట్ అధికారులు పాల్గొని అభినందనలు తెలిపారు.చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డి రైతుల అభివృద్ధి కోసం సమర్థంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# అంగన్వాడీ టీచర్ అక్రమాల కలకలం

## చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని అంగన్వాడీ టీచర్ అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్న గ్రామస్తులు

మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 5



చిన్నారుల నోరు కొట్టి కోడిగుడ్లు బాలామృతం పౌష్టికాహారం అమ్ముకునేందుకు కారులో వాటిని అక్రమంగా తరలిస్తుండగా అంగన్వాడీ టీచర్ బాగోతాన్ని యువకులు బయటపెట్టారు. మెదక్ జిల్లా శివంపేట మండలంలోని చిన్న గొట్టిముక్కుల గ్రామంలో అంగన్వాడీ టీచర్ అంగన్వాడీ పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు మంగళవారం మధ్యాహ్నం పట్టుకున్నారు. పిల్లలకు పెట్టాలిసిన పోషకాహారమైన 5 గుడ్లట్రేలు,బాల అమృతశీ 3 ప్యాకెట్లు మిల్క్ పాకెట్లు 8, ఆయిల్ 3 పాకెట్లు, 5 కిలోల శనగపప్పు, తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని ఉన్నతాధికారులకు తెలిపారు. గత కొంతకాలంగా అంగన్వాడి టీచర్ విమల గ్రామంలోని చిన్నారులకు ఎలాంటి పౌష్టికాహారం పంపిణీ చేయలేదని ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి అంగన్వాడి టీచర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.. అంగన్వాడి టీచర్ విమల అక్రమంగా తరలిస్తున్న పిల్లల పౌష్టికారం అన్నిశీటిని గ్రామపంచాయతీ భవనంలో ఉంచారు.

# అగ్ని ప్రమాద బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 05

అగ్ని ప్రమాదం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా భరోసా ఇచ్చారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో పర్యటించి,అగ్నిప్రమాదంలో దగ్ధమైన జొన్న, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాదం జరిగిన తీరును, పంట నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన తెలుసుకుని సానుభూతి వ్యక్తం చేశారు.పంట నష్టంపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, బాధిత రైతుల వివరాలతో నివేదిక సమర్పించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నివేదిక ఆధారంగా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.విపత్తు సమయంలో రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, ఆర్డీఓ జగదీశ్వర్ రావ్, తహసీల్దార్ సుభాష్ చందర్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీవీలతో కాలనీలకు భద్రత

## - హెచ్ఎంటీ కాలనీలో అవగాహన కార్యక్రమం




ఉప్పల్, మే 5(మీడియా టుడే ప్రతినిధి): నాచారం పరిధిలోని హెచ్ఎంటీ కాలనీలో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌హెచ్ఓ ధనుంజయ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మాన్‌సింగ్, ఎస్ఐ విజయ పాల్గొన్నారు.ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. వీటి ద్వారా నేరాలను అరికట్టడమే కాకుండా అనుమానాస్పద వ్యక్తులను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. దర్యాప్తులో కూడా సీసీటీవీ ఫుటేజ్ ఉపయోగకరమని పేర్కొన్నారు.కాలనీల్లో భద్రత బలోపేతానికి ప్రజలు--పోలీసుల సమన్వయం అవసరమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# బాలసదన్ సేవలు భేష్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ,సభ్యులు



మెదక్ 05 మే, (మీడియా టుడే)2026

మంగళవారం మెదక్ పర్యటనలో భాగంగా బాల సదన్ కేంద్రాన్ని చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి సభ్యులు కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన, అపర్ణ, బి. వచన్ కుమార్ కమిషన్ సభ్యులు పరిశీలించారుఈ సందర్భంగా కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో బాలసదన్ ఉత్తమ సేవ అందిస్తుందని, పరిశుభ్రమైన వాతావరణంలో, ఉన్నతమైన విద్యా విధానాన్ని అందిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సిడిపిఓ స్వరూప సంబంధిత సంక్షేమ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లంగాఉండాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి



భూపాలపల్లి/చిట్యాల మీడియా టుడే మే5:

జిల్లాలోని చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ల5వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్లమ్మ తల్లి ప్రత్యేక పూజలు"గత నాలుగు రోజులు నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి పాల్గొని రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని తల్లి ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా ఉండాలని గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి కృపతోనే వారి కుటుంబాలు సుఖసంతోషాలతో విరజిల్లాలని మనస్ఫూర్తిగా ఆ తల్లి కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రజలందరికీ ఆ దేవుని కృప కటాక్షాలు ఉండాలని వేడుకున్నా ఆమె అన్నారు. ఆలయ కమిటీఅధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో కీర్తి రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు గౌడ్, బుర్ర రాజకుమార్ గౌడ్, గుర్రపు రాజు గౌడ్, బుర్ర నరేష్ గౌడ్, ఆముదాలపల్లి శ్రీనివాస్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, చింతల రాజేందర్, వల్లాల ప్రవీణ్, గుండా మణికుమార్, కిసారపు ప్రభాకర్, పెరుమాండ్ల రాజు గౌడ్,బుర్ర రాహుల్ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో మునిగిన రుద్రారం గ్రామం

## 59వారలు గా హనుమాన్ చాలీసా పారాయణం


సంగారెడ్డి జిల్లా , ప్రతినిధి. మే 5

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గ్రామం భక్తి పారవశ్యంలో తేలిపోయింది. గ్రామ దేవాలయం ప్రాంగణం హరినామ స్మరణతో మార్మోగి, ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ కాషాయ దుప్పట్లు ధరించి, ఒక్కటిగా చేరి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనడం గ్రామంలో అపూర్వ దృశ్యంగా నిలిచింది.ప్రతి శ్లోకం పఠనంలో భక్తులలో కనిపించిన ఆత్మీయత, శ్రద్ధ అక్కడి వాతావరణాన్ని పవిత్రంగా మార్చింది. "శ్రీరామ్ జై రామ్ జై జై రామ్" నినాదాలతో ఆలయం మారుమ్రోగి, భక్తుల హృదయాలలో అపారమైన భక్తి భావం వెల్లివిరిసింది. ఆంజనేయ స్వామి అనుగ్రహం కోసం చేసిన ఈ సామూహిక పారాయణం గ్రామానికి ఆధ్యాత్మిక శక్తిని అందించింది.ఇప్పటికే 59 వారాల పాటు నిరంతరంగా కొనసాగిన ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడం విశేషం. మొత్తం 73 మంది భక్తులు ఈ పారాయణంలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. చిన్నారులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం గ్రామ పెద్దలను ఆనందానికి గురిచేసింది .పూజలు, హారతులు, భజనలు కలిసి ఒక దివ్యానుభూతిని కలిగించగా, గ్రామంలో ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. భక్తి, సేవ, సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి భక్తునికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి భక్తి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సంకల్పం వ్యక్తం చేశారు.



# త్వరలో జీసీసీ ద్వారా జొన్నల కొనుగోలు కేంద్రాలు ఎర్పాటు

## -జీసీసీ డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 05

రిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో జొన్నలు కొనుగోలు చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ తెలిపారు.మంగళవారం ఆదిలాబాద్ జిల్లా మార్క్ ఫెడ్ జిల్లా అధికారి మహేష్ కుమార్ ని కలిసి జీసీసీ కి కొనుగోలు కేంద్రాలు కేటాయించాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 5 లేదా 6 కొనుగోలు కేంద్రాలు కేటాయిస్తామని మార్క్ ఫెడ్ జిల్లా అధికారి హామీ ఇచ్చినట్లు సందీప్ కుమార్ తెలిపారు.ఇప్పటివరకు అటవీ ఉత్పత్తుల సేకరణ కే పరిమితం అయిన గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఈ నిర్ణయం తో ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలులో కూడా ప్రవేశించ నున్నది. దీనివలన జిల్లా రైతులకు మేలు జరగటం తో పాటు సకాలం లో రైతుల పంట విక్రయించటానికి అవకాశం ఉంది అన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా జనగణనను స్వీయ నమోదు చేసుకున్న అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.

ములుగు ప్రతినిధి మే 5(మీడియా టుడే )




ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా జనగణన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. కలెక్టరేట్ కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు స్వీయ గణణలో తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ కొరకు ష్ట్రజూం://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ లింక్ ఓపెన్ చేసి మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఓటిపి నమోదు చేసి జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా స్వీయ గనణలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని తదుపరి మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ఎన్యూమ రేటర్లుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన సమయంలో వచ్చిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు.సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు అందరూ జనగణన కార్యక్రమంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ప్రకాశ్, ఎస్ఓ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

భూపాలపల్లి మీడియా టుడే మే 5:



టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ అలియాస్ ఐతు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.టేకుమట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు

కోటగిరి సతీష్ గౌడ్,బొల్లెపల్లి శ్రీకాంత్ గౌడులు కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్ అన్న ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజులలో మరెన్నో ఉన్నత పదవులు తో ప్రజాక్షేత్రంలో ప్రజా నాయకుడు ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# 61వ క్రీడా వార్షికోత్సవ వేడుకలు

మందమర్రి / మీడియా టుడే మే 05, 2026:



మంగళవారం సాయంత్రం వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 61వ క్రీడా వార్షికోత్సవం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ ఎన్. ఆఫ్ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ అథారిటీ మందమర్రి ఏరియా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ సి ఎం.డి, డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు.ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని వారన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు.అనంతరం మందమర్రి ఏరియా, కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించిన కళాకారులకు,క్రీడాకారులకు, సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ సెక్రటరీ ఎ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియా, రమేష్, సీ.ఎం.ఓ.ఏ, సిహెచ్ .అశోక్, డి జి ఎం పర్సనల్, యం. కార్తీక్ సీనియర్ పి.ఒ, క్రీడల గౌరవ కార్యదర్శి , శివ, స్పోర్ట్స్ కోఆర్డినేటర్, శాఖ శ్రీను జనరల్ కెప్టెన్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులతో దిగుబడి పెంచుకోవాలి

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## - చేవెళ్లలో ఘనంగా రైతు వారోత్సవాలు



చేవెళ్ల, మే 5(మీడియా టుడే):

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి దిగుబడిని పెంచుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చేవెళ్లలో డివిజన్ స్థాయి కార్యక్రమం ఘనంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల మండలంలోని అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అనేక ప్రోత్సాహక పథకాలు అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆధునిక పద్ధతులతో సాగు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉన్న పథకాల వివరాలను వివరించారు. ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. డ్రిప్ సాగు విధానాలు, ఆటోమేషన్ పరికరాలు మరియు ఇతర ఆధునిక సాంకేతిక పరికరాలపై ప్రదర్శనలు నిర్వహించగా రైతులు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ, ఆర్డీవో పార్థసింహారెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి, మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్, శంకర్పల్లి, ముడిమ్యాల, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్ తదితర ప్రజాప్రతినిధులు, శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, చేవెళ్ల ఏడిఏ సురేష్ బాబు ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు జ్యోతి, సంతోషిని, కృష్ణవేణి చేవెళ్ల ఉద్యాన అధికారి కీర్తి కృష్ణ, చేవెళ్ల షాబాద్ శంకర్పల్లి మొయినాబాద్ వ్యవసాయ అధికారులు శంకర్ లాల్, విజయచంద్ర చైతన్య అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారులు షాబాద్ ఉద్యాన విస్తరణ అధికారి బలరాం, చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, డివిజన్ ఎంపీడీవోలు జనార్ధన్ రెడ్డివ్యవసాయ, విస్తరణాధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

